




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 172 | ది. 11-9-2025 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 172 | Date : 11-9-2025 | Thursday | Pages : 8 | Rs.1/- |


## అనంతలో అధరహో అనిపించిన

**అనంతలో కూటమి సూపర్ సిక్స్ -సూపర్ హిట్ సభలో సీఎం చంద్రబాబు ఉత్సాహభరిత ప్రసంగం**

# సూపర్ సిక్స్ సభ

- విజయోత్సవ బహిరంగ సభకు భారీగా ప్రజలు పార్టీ శ్రేణులు హాజరు
- ప్రజల దీవెనలతో హిట్ కూటమి కాంబినేషన్ కొనసాగుతుందని ప్రకటన
- రామరాజ్యం లక్ష్యంగానే కూటమి సుపరిపాలన
- ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ఒన్ సైడ్ గా గెలిపించండి
- సూపర్ సిక్స్ విజయోత్సవ వేదికగా ఆటో డ్రైవర్లకు కానుక
- దసరాకు ఆటో డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించిన సీఎం
- రప్పారప్పా అంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరిక
- వైసీపీ నాయకుడిది దృతరాష్ట్ర కౌగిలి అని ఎద్దేవా చేసిన ముఖ్యమంత్రి




**అనంతపురం,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** కూటమి పార్టీలు తొలిసారిగా ఉమ్మడిగా అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభ అదరహో అనిపించింది. బహిరంగ సభకు భారీ సంఖ్యలో జనం, పార్టీ శ్రేణులు హాజరయ్యారు. ప్రజల ఆశీర్వాదంతో తమ హిట్ కాంబినేషన్ కొనసాగుతుందని కూటమి నేతలు సభా వేదికగా ప్రకటించారు. అనంతపురంలోని ఇంద్రప్రస్తానగర్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్డీఏ కూటమి 15 నెలల పాలనా విజయాలపై ఏర్పాటు చేసిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ బంపర్ హిట్ అయ్యింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఈ భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సభా వేదికపైకి వస్తూనే కూటమి అగ్రనేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్, మాధవ్ లు సూపర్ సిక్స్ జెండాలతో ర్యాంప్ పైకి వెళ్లి పార్టీ శ్రేణులకు, ప్రజలకు అభివాదం చేశారు. జెండాలు ఊపుతూ ఉత్సాహ పరిచారు. ప్రతిగా ప్రజలు, పార్టీ శ్రేణుల నుంచి అమితమైన స్పందన కనిపించింది. ఈలలు వేస్తూ, జైసీబీఎన్, పవన్ కల్యాణ్ అంటూ నినాదాలతో విజయోత్సవ సభా ప్రాంగణం మార్మోగింది. అనంతరం మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు రామరాజ్యం లక్ష్యంగానే కూటమి పరిపాలన సాగుతుందని ప్రకటించారు. సభా వేదిక నుంచి ఆటో డ్రైవర్లకు అనుకోని కానుకను ప్రకటించారు. దసరా రోజున ఆటో డ్రైవర్లందరి కి ఆర్థిక సాయం కింద రూ.15 వేల రూపాయల్ని అందిస్తామని స్పష్టం చేశారు. ఏటా ఈ మొత్తాన్ని ఆర్థికసాయంగా వారికి అందుతుందని స్పష్టం చేశారు. సీఎం మాట్లాడుతూ.. "అకుంఠిత దీక్షతో రాష్ట్రం కోసం పనిచేస్తున్నాం. ప్రజలకు న్యాయం చేయాలి.. రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలన్నదే నా ఆలోచన పవన్ కల్యాణ్ ఆలోచన. ప్రజల భవిష్యత్తే మాకు ముఖ్యం. రాష్ట్రానికి మంచి చేయాలనే మా సంకల్పానికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుంది. ప్రదాని నరేంద్ర మోదీ అన్ని విధాలలా అండగా ఉన్నారు. ఈ సభా వేదికగా ప్రధాని మోదికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మూడు పార్టీల కార్యకర్తలు, నేతలకు ఒకమాట చెపుతున్నా...మీరంతా కాలర్ ఎగరేసుకుని తిరిగేలా పాలన అందిస్తున్నాం. మనం పాలకులం కాదు. సేవకులం ..మనం పెత్తందారులం కాదు.. ప్రజల భవిష్యత్ కోసం పని చేసేవాళ్లం. అహంకారం, అవినీతి, అలసత్వం, అసంతృప్తి అనేది మన దరికి రానివ్వొద్దు. ఏ పొరపాటూ చేయొద్దు. జెండాలు మోసే మూడు పార్టీల కార్యకర్తలకు న్యాయం చేయడం మా బాధ్యత. ఐకమత్యంతో ఉండాలి...కలిసి ఉంటేనే మనకు బలం. పీ4 కార్యక్రమంలో అంతా భాగస్వాములు అవ్వాలని కోరుతున్నా...సమాజానికి కొంత తిరిగిద్దాం. రామరాజ్యం లాంటి పాలన ఇచ్చే బాధ్యత నాది, పవన్ కళ్యాణ్, మాధవ్ ది. నా దృష్టిలో సీఎం అంటే చీఫ్ మినిస్టర్ కాదు...కామన్ మాన్. ఎమ్మెల్యేలు కూడా కామన్ మ్యాన్ లా ఉండాలి. ఎన్నికలకంటే మన పరపతి పెరిగింది.. ఇది శాశ్వతంగా ఉండాలి. లి ఎమ్మెల్యే తప్పు చేసినా.. కార్యకర్త తప్పు చేసినా... అధికారి తప్పు చేసినా... ప్రభుత్వానికే చెడ్డ పేరు. కూటమి పాలనలో సంక్షేమం సూపర్ హిట్..అభివృద్ధి సూపర్ హిట్. కలిసి పోటీ చేశాం. కలిసి గెలిచాం కలిసి పనిచేస్తాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

**సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు..** గత పాలకులు ఓట్ల కోసమే సంక్షేమం చేశారని.. సంక్షేమం అంటే తాత్కాలిక అవసరం తీర్చడం కాదని సీఎం అన్నారు. ఈ విజయోత్సవ సభకు కారణమైన స్త్రీశక్తికి వందనం, యువత పోరాటాలకు వందనం, అండగా నిలిచిన అన్నదాతకు వందనం, ప్రతి తల్లికీ వందనం, కార్యకర్తల కష్టానికి, త్యాగానికి వందనం అని ముఖ్యమంత్రి అన్నారు. దీనిపై మాట్లాడుతూ" బాధ్యత గల ప్రభుత్వంగా ఇచ్చిన మాటను నెరవేర్చిందని చెప్పడానికే ఇక్కడకు వచ్చాం. నేపాల్ ఆందోళనల్లో 200 మంది తెలుగు వారు చిక్కుకుపోయారు. మంత్రి నారా లోకేష్ ఆర్టీజీఎస్ నుంచి పర్యవేక్షిస్తున్నందున సభకు రాలేకపోయారు. తెలుగువారిని స్వస్థలాలకు తీసుకవచ్చేలా ఆయన బాధ్యత తీసుకున్నారు. అన్ని వర్గాలతో చర్చించి 2024 ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలు తెచ్చాం. 2023, మే నెల 28న రాజమండ్రి మహానాడులో సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించాం. అదే సమయంలో కూటమి మేనిఫెస్టోతో ఎన్నికలకు వెళ్లి ప్రజా తీర్పు కోరాం. 2024 ఎన్నికలు చరిత్రను తిరగ రాశాయి. కనీ వినీ ఎరుగని రీతిలో 57 శాతం ఓట్ షేర్, 93 శాతం స్ట్రైక్ రేట్‌తో 164 అసెంబ్లీ సీట్లు గెలిపించారు. 21 లోక్‌సభ సీట్లు గెలుచుకున్నాం. ప్రతి పక్షానికి హోదా లేకుండా చేసిన మీకు అభినందనలు. గత ప్రభుత్వం ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలు పెట్టి రాష్ట్రాన్ని అగాథంలోకి నెట్టివేసింది. రూ. 10 లక్షల కోట్ల అప్పులు, తప్పులు, పాపాలు, అక్రమాలు, వేధింపులు, దోపిడీలు, దౌర్జన్యాలు, మహిళలపై దురాగతాలు, అవినీతితో అంతటా అశాంతి, అభద్రత కలిగించారు. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలు నిలిపివేశారు. నిరుద్యోగం, గంజాయి, డ్రగ్స్ తెచ్చిపెట్టారు. 15 నెలలుగా అనేక సవాళ్లను అధిగమించి ఒక్కో అడుగు వేస్తూ రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నాం. నిర్వీర్యమైన వ్యవస్థలను సరిదిద్ది...మాట ఇచ్చినట్లు అన్ని పథకాలు అమలు చేస్తున్నాం. అందులో భాగంగానే పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలు మార్చే సూపర్ సిక్స్ అమలుచేశాం.అందరి సహకారంతో సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసి మాట నిలబెట్టుకున్నాం. "అని ముఖ్యమంత్రి అన్నారు.

**సూపర్ సిక్స్ - బంపర్ హిట్ ..** "సూపర్ సిక్స్ అంటే హేళన చేశారు. పింఛన్ల పెంపు అంటే అసాధ్యం అన్నారు. పిల్లలందరికీ తల్లికి వందనం అంటే ట్రోల్ చేశారు. మెగా డీఎస్సీ అవ్వదన్నారు... దీపం వెలగదన్నారు... ఫ్రీ బస్సు కదలదన్నారు. ఇవన్నీ నిజం చేశాం. కోట్ల మంది లబ్ది పొందారు. ఏ వ్యక్తి జీవితాన్ని అయినా, ఏ కుటుంబ స్థితిగతులను అయినా మార్చేది చదువు. ప్రతి పేద బిడ్డా చదవాలని 'తల్లికి వందనం' తీసుకువచ్చాం. ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నా, పరిమితులు లేకుండా అందరికీ రూ. 15 వేలు చొప్పున అందించాం. 67 లక్షల మంది విద్యార్థుల చదువులకు ఒకేసారి రూ.10 వేల కోట్లు ఇచ్చాం. ఇది 10 వేల కోట్ల పథకం కాదు...మీ బిడ్డల బంగారు భవిష్యత్ కు ప్రభుత్వం పెడుతున్న పెట్టుబడి. తల్లుల నమ్మకాన్ని నిలబెట్టాం కాబట్టే 'తల్లికి వందనం' సూపర్ హిట్. నాడు బాబే మీ డ్రైవర్ అన్నాను. చెప్పినట్లు గానే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. నా తెలుగింటి ఆడబిడ్డల సంతోషమే నా సంతోషం. ఉపాధి, వైద్యం, కాలేజీ, ఆలయం... ఎక్కడికైనా నా ఆడబిడ్డలు దర్జాగా వెళ్లి రావొచ్చు. ఇప్పటివరకు 5 కోట్ల మంది ఫ్రీ బస్సు ఎక్కారు. రూ.175 కోట్ల మేర మహిళలకు ఆదా అయ్యింది. మీకు ఆర్థిక వెసులుబాటును, గౌరవాన్ని పెంచేందుకు తెచ్చిందే స్త్రీ శక్తి. ఫ్రీ బస్ జెట్ స్పీడుతో దూసుకెళ్తోంది కాబట్టే 'స్త్రీశక్తి' సూపర్ హిట్ అయ్యింది. రైతు బాగుంటేనే సమాజం బాగుంటుంది. ఎన్డీఏ కూటమికి రైతే రాజు. మనకు అన్నంపెట్టేది అన్నదాత. రైతన్నకు అండగా ఉండేందుకే అన్నదాత సుఖీభవ పథకం తెచ్చాం. కేంద్రంతో కలిసి ఏడాదికి 3 విడతల్లో రూ. 20 వేలు ఇస్తామన్నాం. తొలి విడతగా ఇప్పటికే రూ. 7 వేలు ఇచ్చాం. 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు జమ చేశాం.

## హైదరాబాద్‌లో ట్రాఫిక్‌కు చెక్

**రక్షణ భూముల కోసం రాజ్ నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి**

- రాజీవ్ రహదారి విస్తరణకు 83 ఎకరాల భూమి కేటాయించాలని కోరిన సీఎం
- మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణంపై చర్చ
- తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటు అంశంపైనా ప్రస్తావన





**న్యూఢిల్లీ,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై దృష్టి సారించారు. ఈరోజు ఆయన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమై, హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అవసరమైన రక్షణ శాఖ భూములను రాష్ట్రానికి బదలాయించాలని కోరారు. మహానగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరమని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. ముఖ్యంగా హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే రాజీవ్ రహదారిపై ప్యాకేజీ జంక్షన్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అత్యవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆ మార్గంలో ప్రయాణం సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన మెహదీపట్నం రైతుబజార్ వద్ద పాదచారుల సౌకర్యార్థం స్కై వాక్ నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోందని, దీనికి కూడా కొంత రక్షణ భూమిని కేటాయించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా నగర ప్రజల ట్రాఫిక్ కష్టాలు గణనీయంగా తగ్గుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో తెలంగాణలో కొత్తగా సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసే అంశం కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన ఈ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తారని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## హైకోర్టు న్యాయమూర్తి కంటతడి..

### సహాయకుడు మృతి తట్టుకోలేక ఆగని దుఃఖం



**నిర్మల్,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జువ్వాడి శ్రీదేవి గారు కంటతడి పెట్టారు. తమ వద్ద కొన్ని సంవత్సరాల నుండి సహాయకుడిగా పనిచేస్తున్న కొత్తపల్లి ఉదయ్ కుమార్ అనే యువకుడు మంగళవారం సాయంత్రం నిర్మల్ జిల్లా లక్ష్మణ చాందా మండలం కనకాపూర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. నిర్మల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి రావు, ఆయన సతీమణి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జువ్వాడి శ్రీదేవి వద్ద కొన్నేళ్ళుగా ఉదయ్ పనిచేస్తున్నాడు. సమాచారం తెలిసిన వెంటనే న్యాయమూర్తి దంపతులు ఉదయ్ స్వగ్రామం మామడ మండలం నల్దుర్తికి చేరుకున్నారు. తీవ్ర భావోద్వేగానికి గురైన జస్టిస్ శ్రీదేవి, ఆమె భర్త శ్రీహరి రావు... ఉదయ్ కుటుంబ సభ్యుల రోదనలు చూసి చలించిపోయారు. దుఃఖం ఆపుకోలేక బోరున విలపించారు. ఈ దృశ్యం అందరినీ కంటతడి పెట్టించింది. తమ కుటుంబంతో ఉదయ్ కు విడదీయలేని అనుబంధం ఉందని, తమ కుటుంబంలో ఒక సభ్యుడుగా ఉండేవాడని, పిన్న వయసులోనే దూరం కావడం తీవ్రంగా కలచి వెళ్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## డిగ్రీలో సత్తా చాటిన "వీణా- వాణి"

### పిల్లలంటే ఇట్లుండాలి




**హైదరాబాద్,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** ఇటీవలి కాలంలో చాలామంది యువత సోషల్ మీడియా, రీల్స్, యూట్యూబ్ అంటూ కాలక్షేపం చేస్తున్నారు. కాళ్లు చేతులు దేవుడు సరిగానే ఇచ్చినా పనీ పాటా లేకుండా రోడ్లపై తిరుగుతున్నారు. ఆన్ లైన్ బెట్టింగులు, డ్రగ్స్, లవ్ ఫెయిల్యూర్స్ అంటూ జీవితాన్ని ఆగం జేసుకుంటున్నారు. అయితే అవిభక్త కవలలు వీణా-వాణిలు మాత్రం దేవుడు వైకల్యం ఇచ్చినా పోరాడుతూ చదువుల్లో సత్తా చాటుతున్నారు. తాజాగా డిగ్రీ పూర్తి చేశారు. ప్రస్తుతం సీఏ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. పిల్లలంటే ఇట్లుండాలి అని సామాజిక మాధ్యమాల్లో నెటిజెన్లు కామెంట్స్ పెడుతున్నారు. ఆణిముత్యాలు అంటూ కంగ్రాట్స్ చెబుతున్నారు. హైదరాబాద్ లోని స్టేట్ హోమ్ లో నివసిస్తున్న అక్కాచెల్లెళ్లు వీణా- వాణిలు గతేడాది 22 వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. అలాగే తాజాగా డిగ్రీ పరీక్షలను విజయవంతంగా రాసి డిస్టింక్షన్ లో డిగ్రీ పూర్తిచేశారు. ప్రస్తుతం ఉన్న యువత అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారు. దేవుడు వైకల్యం ఇచ్చినా కష్టపడి చదివి విజేతలుగా నిలిచారు. పుట్టుకతోనే అవిభక్త కవలలుగా జన్మించారు వీణా-వాణి. ఊహ తెలిసినప్పటి నుంచీ కలిసే ఉన్నారు. హైదరాబాద్ లోని శిశు విహార్ కు వచ్చిన తర్వాత చదువు మీద మక్కువ పెంచుకున్నారు. అలా విజయవంతంగా టెన్త్, ఇంటర్ పూర్తి చేశారు. ఇప్పుడు తాజాగా డిగ్రీ పూర్తి చేసి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు. తాము ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం సాధ్యం కాని నేపథ్యంలో ప్రస్తుతం ఈ అక్కాచెల్లెళ్లు సీఏ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. వీణా-వాణిల పరిస్థితిని అర్థం చేసుకున్న యూనియన్ బ్యాంక్ రిటైర్డ్ ఏజీఎం సుధాకర్ డిగ్రీలో ముఖ్యమైన సబ్జెక్టులు బోధించారు. ఈ మేరకు సుధాకర్ గారికి వీరు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రత్యేక సంరక్షణ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అన్నారు. అక్టోబరు 16 వస్తే ఈ కవలలు 23వ వసంతంలోకి అడుగుపెడతారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బీరశెట్టిగూడెంకు చెందిన మారగాని మురళీ- నాగలక్ష్మి దంపతులకు మొత్తం నలుగురు కుమార్తెలు. రెండో సంతానంగా 2003 అక్టోబర్ 16న అవిభక్త కవలలు వీణా-వాణి జన్మించారు. వీరికి అక్క, చెల్లి కూడా ఉన్నారు. వీరికి 19 ఏళ్లు వచ్చే వరకు బాలసదన్ లోనే ఉన్నారు. ఆ తర్వాత సొంతూరు వచ్చి పరీక్షలపై దృష్టి సారించారు. ఇంట్లోనే ఉంటూ వారు డిగ్రీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యారు. తాజాగా డిగ్రీలో సత్తా చాటిన వీణా-వాణిలకు గ్రామస్థులతో పాటు పలువురు ప్రముఖులు కంగ్రాట్స్ చెబుతున్నారు. పిల్లలంటే ఇలా ఉండాలి అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## నేపాల్ సహా పొరుగు దేశాల్లో ఏం జరిగిందో చూశారు కదా?

### సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ ,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** ప్రస్తుతం నేపాల్‌లో యువత హింసాత్మక నిరసనలు, గతేడాది బంగ్లాదేశ్‌లో జరిగిన ఆందోళనల గురించి సర్వోన్నత న్యాయస్థానం ప్రస్తావించింది. బిల్లుల విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు కోర్టులు గడువు విధించడంపై వివరణ కొరుతూ ద్రౌపది ముర్ము లేవనెత్తిన అంశాలపై బుధవారం నాటి విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు స్పందించింది. భారత రాజ్యాంగాన్ని ప్రస్తావిస్తూ.. ప్రజా ప్రాముఖ్యత లేదా ప్రజలపై ప్రభావం చూపే ఏదైనా న్యాయపరమైన అంశం విషయంలో రాష్ట్రపతి సుప్రీం కోర్టు సలహా కోరే హక్కు కలిగి ఉంటారని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి అన్నారు. మన రాజ్యాంగంపై మాకు గర్వం ఉందని పేర్కొన్నారు.

**'నేపాల్ సహా మన పొరుగు దేశాల్లో ఏం జరిగిందో చూస్తున్నాం...** ' అని సీజేఐ వ్యాఖ్యానించారు. అవినీతికి వ్యతిరేకంగా నేపాల్ యువత 48 గంటల కిందట ప్రారంభించిన జన్ జీ ఆందోళనల్లో కనీసం 25 మంది ఇప్పటి వరకూ ప్రాణాలు కోల్పోయారు. ఈ సందర్భంగా ధర్మాసనంలో మరో న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్ నాథ్ ..'అవును.. బంగ్లాదేశ్‌లోనూ ఇదే జరిగింది' అని అన్నారు. రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ గతేడాది బంగ్లాదేశ్ యువత చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారి షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడానికి దారితీసిన విషయం తెలిసిందే. విద్యార్థుల ఆందోళనల్లో 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోవడంతో హసీనా తప్పనిసరి పరిస్థితుల్లో రాజీనామా చేసి, దేశం విడిచి భారత్‌కు వచ్చి రక్షణ పొందారు. అక్కడ ఏడాది నుంచి మహ్మద్ యూనస్ నాయకత్వంలోని మధ్యంతర ప్రభుత్వం కొనసాగుతోంది.

## తెలంగాణలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు

- వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం
- ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో రేపు, ఎల్లుండి వర్షాలు
- నాలుగు రోజుల పాటు హైదరాబాద్‌లో వర్షం కురిసే అవకాశం



**హైదరాబాద్,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రంలో రానున్న నాలుగు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గురు, శుక్రవారాల్లో ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని, రానున్న నాలుగు రోజులు హైదరాబాద్‌లోనూ వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈరోజు ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, సిరిసిల్ల, భూపాలపల్లి, మహబూబాబాద్, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా, ఈరోజు సాయంత్రం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. సికింద్రాబాద్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం, ప్యాట్నీ, ప్యారడైజ్, మారేడుపల్లి తదితర ప్రాంతాల్లో వర్షం కురవడంతో నగరవాసులు ఉక్కపోత నుంచి ఉపశమనం పొందారు. అయితే, భారీ వర్షం కారణంగా రహదారులపై నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# దివంగత జువ్వ శేషగిరిరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల టిడిపి నాయకులు



**విస్సన్నపేట,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొర్లమండ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు జువ్వ శేషగిరిరావు శివ ఐక్యం చెందడంతో మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు ఆధ్వర్యంలో ఆయన కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# విస్సన్నపేట మండల కేంద్రంలో పంపిణీకి యూరియా సిద్ధం

**-సహకార సంఘ అధ్యక్షుడు కంభంపాటి బద్రీనాథ్**



**విస్సన్నపేట,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం అందిస్తున్న సేవలను వక్ర దృష్టితో చూసే కొందరు సోషల్ మీడియాలో నిరంతరం అసత్య ప్రచారం చేయడం చేస్తున్నారని విస్సన్నపేట సహకార సంఘ అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్ మీడియా సమావేశంలో తెలియజేశారు. యూరియా 24 గంటలలో పాతిక టన్నులు సరఫరా చేసేందుకు రంగం సిద్ధం చేశామని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, క్యాబినెట్ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్( చిన్ని ), తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, కూటమి పెద్దలు, వ్యవసాయ శాఖ, సహకార సంఘం సిబ్బంది తదితరులు సహాయ సహకారాలతో నిరంతరం రైతులు రాజులు చేసే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. అధ్యక్షుడు బద్రీనాథ్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఎరువుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

# విద్యార్థులందరూ చదువులో రాణించాలి ఉన్నత శిఖరాలు చేరుకోవాలి



**తిరువూరు,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** తిరువూరు జడ్పీ బాలికోన్నత పాఠశాలను సందర్శించిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శి- మద్దిరాల నాగరాజు.. తాను జెడ్పీ పాఠశాలలోనే విద్యనభ్యసించాను. విద్యార్థులు బాగా చదువుకోవాలి అప్పుడే జీవితంలో ఉన్నతంగా రాణిస్తారు.ఐఏఎస్ నాగరాజు సహకారంతో 25లక్షల రూ.పనులు చేపట్టేందుకు ముందుకొచ్చిన తిరువూరు ఎస్బిఐ శాఖ..పాఠశాలలో కంప్యూటర్లు, ఆర్వో ప్లాంట్, అభివృద్ధి పనుల కొరకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.ఎస్.ఎన్ రాజు, పాఠశాల సిబ్బంది..

# రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**మైలవరం,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** స్థానిక మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం సెప్టెంబర్ 12 వ తేదీ శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి. అనురాధ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటల కు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు,అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

# నేటి యువతకు సి.వై.ఎఫ్ సేవలు అత్యవసరం

**-ఏపీ స్టేట్ అడిషనల్ చీఫ్ సెక్రటరీ మురళీమోహన్**



**విజయవాడ,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** నేటి యువత రేపటి నాయకులని సమాజంలో విద్య ఉన్నవారికే గౌరవం ఉంటుందని అధిక యువత సివిల్ సర్వీసెస్ పై మక్కువ చూపాలని, ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థులకు పాస్టర్ మూర్తి రాజు ఆధ్వర్యంలో సి.వై.ఎఫ్ చేస్తున్న సేవలను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి డి మురళీమోహన్ అభినందించారు. మంగళవారం విజయవాడలో సి.వై.ఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బి.హెచ్.వి మూర్తి రాజు బృందం ఏపీ స్టేట్ చీఫ్ సెక్రటరీ మురళీమోహన్ గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువాతో సన్మానించారు.అనంతరం సివైఎఫ్ చేస్తున్న సేవలు చీఫ్ సెక్రటరీ కి వివరించారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ మురళీమోహన్ మాట్లాడుతూ యువజన మహోత్సవాలు పేరుతో యువతకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించి ఎడ్యుకేషన్ విశిష్టతను తెలియజేస్తున్నందుకు అక్టోబర్1,2తేదీలలో కాకినాడలో జరుగు "సంస్కారం" సి.వై.ఎఫ్ జాతీయ యువజన మహోత్సవాల్లో నేను కూడా పాల్గొంటారని తెలిపారు. ఇలా యువతను సన్మార్గంలో నడిపిస్తున్న సివైఎఫ్ కి ఎప్పుడూ అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ అప్పారావు, సి.వై.ఎఫ్ రాష్ట్ర నాయకులు విజయ భాస్కర్,సి.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాసా సుధీర్ సన్ని, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో కళాకృతుల పండుగ: లేపాక్షి ప్రదర్శనకు విశేష స్పందన

**-"ప్రతి చేతిపని మన సంస్కృతి, సంప్రదాయాల కథను చెబుతోంది" - ఆర్.పి. సిసోడియా**





**విజయవాడ,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** "లేపాక్షి హస్తకళా రూపకల్పన పోటీలు భారతీయ జీవన వారసత్వానికి ప్రతిబింబం. మన కళాకారుల అసాధారణ ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా, వారికి గుర్తింపు, మార్కెట్లు, ఆర్థిక సాధికారతకు కొత్త మార్గాలను అందిస్తాయి," అని హస్తకళలు, జౌళి శాఖ (పరిశ్రమలు, వాణిజ్యం) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా అన్నారు. విజయవాడ మొగల్ రాజపురం అమ్మ కల్యాణ మండపంలో జరుగుతున్న హస్త కళల ఉత్సవాన్ని బుధ వారం సందర్శించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ ఈ తరహా వేదికలు భారతీయ హస్తకళల అందం, వైవిధ్యాన్ని మాత్రమే కాకుండా కళాకారులను వినియోగదారులు, రూపకర్తలు, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేస్తున్నాయని వివరించారు. "ప్రతి చేతిపని మన సంస్కృతి, సంప్రదాయం, సహనానికి ప్రతీక. ఈ కళలను రాబోయే తరాలకు కాపాడటం, ప్రోత్సహించడం మన అందరి బాధ్యత" అని సిసోడియా పేర్కొన్నారు. లేపాక్షి హస్తకళా రూపకల్పన పోటీ ప్రదర్శన ఈసారి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నదన్నారు. కొండపల్లి బొమ్మలు, ఎటికొప్పాక బొమ్మలు, చెక్కచిత్తరువులు, తోలుబొమ్మలు, కలంకారి ముద్రణ వంటి ఐదు ప్రధాన కళల్లో పోటీ నిర్వహించామని, బంగారు, వెండి, కాంస్య పతకాలు, రెండు లక్షల యాభై వేల రూపాయల నగదు బహుమతులు అందిస్తున్నామన్నారు. బహుమతి ప్రదాన కార్యక్రమం సెప్టెంబర్ 12వ తేదీ శుక్రవారం జరగనుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మనోహరన్ మాట్లాడుతూ, ఈ ప్రదర్శన కళాకారులను సమాజంతో అనుసంధానం చేయడంలో, సంప్రదాయ నైపుణ్యాలను కాపాడడంలో సహాయపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ కళల వారసత్వం లో ఈ కార్యక్రమం మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు. దేశవ్యాప్తంగా నుంచి దాదాపు నలభైమంది శిల్పులు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారన్నారు. ప్రదర్శనలో చెక్కచిత్తరువులు, క్రోషే లేస్, తంజావూరు చిత్రాలు, తోలుబొమ్మలు, దుర్రీలు, రగ్గులు, అనుకరణ ఆభరణాలు వంటి ఎన్నో కళాఖండాలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రదర్శన, అమ్మకం 14 వ తేదీ వరకు కొనసాగనుంది.

# టీటిడి లో పనిచేస్తున్న కాంట్రాక్టులెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజ్ చేయడం హర్షనీయం

**-సీఎం కృతజ్ఞతలు తెలిపిన కాంట్రాక్టు లెక్చరర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల**



**రాజమహేంద్రవరం,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** ఎన్నో ఏళ్లుగా అరకొరక వేతనాలతో,అనేక ఇబ్బందులు పడుతూ కాంట్రాక్టు లెక్చరర్స్ గా పని చేస్తున్న వారి సర్వీస్ క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసినందుకు తిరుమల తిరుపతి పాలక మండలికి,ముఖ్యమంత్రి చంద్రబాబు కి,విద్యా శాఖ మాత్యులు నారా లోకేష్ కి, టీటీడీ ఛైర్మన్ బి.ఆర్ నాయుడు కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్స్ 475 అసోసియేషన్ రాష్ట్ర కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డా.వై.జాన్ బాబు, మాణిక్యం గొర్ల సంయుక్త%శీ%గా బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి మాణిక్యం గొర్ల మాట్లాడుతూ చిట్ట చివరి దశలో ఉన్న ప్రభుత్వ జూనియర్,డిగ్రీ,పాలిటెక్నిక్ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ పునః ప్రారంభించి మా జీవితాల్లో కూడా వెలుగులు నింపాలని సీఎం చంద్రబాబుకి విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వం మమ్మల్ని పూర్తిగా నమ్మించి ఎలక్షన్ కోడ్ వచ్చే వరకు తాత్సారం చేసి,నిలువునా గొంతుకోసిందని ఆవేదన వ్యక్తం చేశారు.నాడు ముఖ్యమంత్రిగా ఈ కాంట్రాక్టు లెక్చరర్స్ వ్యవస్థకి నారు పోసిన చంద్రబాబే నేడు చివరి దశలో ఉన్న రెగ్యులరైజేషన్ ప్రక్రియ పునః ప్రారంభించి వెంటనే ఉత్తర్వులు జారీ చేసి నీరు పోయాలని కోరారు.ఇప్పటికే చాలా మంది పదవీవిరమణ చేయడం,మరికొద్ది మంది వివిధ కారణాల రీత్యా చనిపోవడంతో వాళ్ళ కుటుంబాలు రోడ్డున పడ్డాయని వాపోయారు.మిగిలిన ఉన్న వారిలో కూడా చాలామందికి 5 నుంచి 10 సంవత్సరాల లోపు మాత్రమే సర్వీస్ ఉంటుందని తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర నాయకులు బిజె గాంధీ,రత్నకుమారి,శాం కిరణ్,ఉమాదేవి,శేషగిరి,లతా తదితరులున్నారు.

# అధునాతన వైద్యం..అత్యున్నత ప్రమాణాలే లక్ష్యం

**-శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ తూములూరి సిద్ధయ్య**





**విజయవాడ (జి.కొండూరు),సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** మారుతున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కుని వైద్యవిద్యలో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పడమే లక్ష్యంగా డాక్టర్లంతా కృషిచేయాలని శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎఐసిటిఇ ఎక్సర్ట్‌మెంబర్, నాక్ పీర్ టీమ్ చైర్మన్ డాక్టర్ తూములూరి సిద్ధయ్య అన్నారు. విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలోని సెమినార్ హాలులో 'అధునాతన టెక్నాలజీ-వైద్య విద్యలో అన్వయించటం-జాతీయ విద్యావిధానం-2020'పై బుధవారం నాడు ఆన్‌లైన్ సమావేశం జరిగింది.రాష్ట్రంలోని అన్ని మెడికల్ కళాశాల ప్రిన్సిపాళ్లు, ఇతర కళాశాల నిర్వహణ మండలి ప్రతినిధులు పాల్గన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్‌లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తూములూరి సిద్ధయ్య మాట్లాడారు. కృత్రిమమేథ, ఎఐ టూల్స్ వంటివి ఉపయోగించుకుని సులభంగా వైద్య సేవలు అందించే సృజనాత్మక టెక్నాలజీ నేడు ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రొఫెసర్లు, డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది వైద్య సేవలను గతంతో పోలిస్తే ఇప్పుడు అత్యంత సులభంగా అందించే టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందన్నారు.గతంతో పోలిస్తే నేడున్న టెక్నాలజీ ప్రభావంతో వైద్య విద్యలో సరికొత్త పద్ధతులు, చికిత్సలు, పాటించాల్సిన విషయాలపై అవగాహన పెంపొందటానికి విపరీతమైన వైద్య విజ్ఞాన సంపద కూడా అందుబాటులో ఉందని వివరించారు. అందువల్ల ఆయా టెక్నాలజీ, వైద్య పద్ధతులను ప్రతిఒక్కరూ అందిపుచ్చుకోవటం ద్వారా రోగుల కు మెరుగైన, నాణ్యమైన, వేగవంతమైన చికిత్స లు చేయటానికి అవకాశం ఉందన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వైద్య కళాశాలల్లో ల్యాబులు, ఆపరేషన్ థియేటర్లు, ఇతర మౌలిక వసతులు పెంచుకోవటం ద్వారా రోగులకు మంచి సాంత్వన ఇచ్చే అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు.అధునాతన శస్త్ర చికిత్సలు ఎక్కువ మందికి అందుబాటు లోకి తీసుకురావడం, ప్రజలకు వైద్యసేవలు చేరువగా తీసుకురావడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా కృషిచేస్తున్నాయన్నారు. జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసి) కూడా ఆ దిశగా కృషిచేస్తోందన్నారు. వైద్య కళాశాలల్లో మౌలిక వసతుల పెంపునకు ప్రాధాన్యం ఇస్తూ అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మెడికల్ కాలేజీల్లో వైద్య విద్యాకోర్సులకు తరగతులతోపాటుగా అనుబంధ ఆసుపత్రిలో రోగులకు పూర్తిస్థాయి వైద్యసేవలు అందేలా చూడాల్సివుందన్నారు. వైద్యవిద్య పూర్తి చేసుకుని కళాశాల నుంచి బయటకు వచ్చే సమయానికి పూర్తి నైపుణ్యంతో వైద్య విద్యార్థి ఉండేలా చూడటమే అందరి లక్ష్యంగా ఉండాలని సూచించారు. రోగులతో వైద్యుడు వ్యవహరించాల్సిన తీరుతో పాటు నైతికతను ఒక అంశంగా వైద్యవిద్యలో చేర్చారని గుర్తుచేశారు. వైద్యవిద్య పూర్తి చేసుకుని బయటకు వచ్చే విద్యార్థి మంచి వైద్యుడిగా సేవలందించేలా ఇది ఉపకరిస్తుందని వివరించారు. వైద్య వఅత్తిని కొనసాగించినంత కాలం ఇవి తోడుగా ఉండేలా ఎన్ఇసి-2020 ప్రతిపాదనలు ఉన్నాయని వివరించారు. ఉపకులపతి పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ వైద్యవిద్యలో నాణ్యత పెంపుపై దృష్టి సారించామన్నారు.జాతీయ విద్యావిధానం-2020 ప్రకారం కేవలం థియరీ పరీక్షలతో ఎంబీబీఎస్ ఉత్తీర్ణత సాధించడం కాదనీ, మెడికల్ ప్రాక్టీస్‌లోని అనేక అంశాల్లో విద్యార్థులు సామర్థ్యం పెంచుకోవడం చాలా కీలకమన్నారు. వైద్య విద్యార్థులు పాఠ్యాంశాలు నేర్చుకోవడానికే పరిమితం కాకుండా ప్రయోగాత్మక (ప్రాక్టికల్) విజ్ఞానం పెంపునకు కూడా కృషిచేస్తున్నామన్నారు. అండర్‌గ్రాడ్యుయేట్ ప్రీక్లినికల్ ట్రైనింగ్‌ను క్లినికల్ ట్రైనింగ్‌లో భాగం చేశారన్నారు.వైద్యకళాశాలల్లో స్కిల్ ల్యాబ్‌లను తప్పనిసరి చేశామన్నారు. వీటిలో నైపుణ్యాలు పెంచుకునేందుకు విద్యార్థు లకు అవకాశాలుంటాయని వివరించారు. రిజిస్ట్రార్ వి.రాధికారెడ్డి మాట్లాడుతూ యూనివర్శిటీ గైడ్‌లెన్స్‌కు అనుగుణంగా మెడికల్ కళాశాలల యాజమాన్యాలు అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్ సూర్యప్రభ, జాయింట్ రిజిస్ట్రార్ (అకడమిక్) కె.నీలిమ, డిప్యూటీ రిజిస్ట్రార్ కె.సుసన్న రామర్స్, పబ్లికేషన్స్ డైరెక్టర్ డాక్టర్ సుధ పాల్గొన్నారు.

# వినూత్న ఆలోచన ఆయనదే



**విస్సన్నపేట,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** స్వాతంత్ర సముపార్జన కొరకు జన సమీకరణకు వినూత్న ఆలోచన చేసిన మహోన్నతుడు బాల గంగాధర తిలక్ అని కెవిఆర్ ఒకేషనల్ అండ్ జూనియర్ కళాశాల అధినేత కే వెంకటేశ్వరావు తెలియజేశారు. ఆనాడు బ్రిటిష్ వాళ్లు మన భారతీయులకు సభలు సమావేశాలకు జరుపుకునేందుకు అనుమతి ఇచ్చే వారు కారని ఎవరైనా సభలు నిర్వహిస్తే అక్రమ కేసులు బనాయించి జైలలో పెట్టేవారని అలాంటి సమయంలో మన లోకమాన్య బాలగంగాధర్ తిలక్ ఒక వినూత్న ఆలోచన చేసి వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పూజలు నిర్వహించే నెపాన్ని తెలియజేస్తూ జన సమీకరణ చేసి స్వాతంత్ర పోరాటంలో చేయవలసిన లక్ష్యాలను పథక రాసిన చేసేందుకు తొలి అడుగు వేసిన ఘనత మన తిలక్ మహనీయుడిదేనని ఆయన అన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు వినాయక చవితి తో పాటు మిగిలిన అన్ని పండుగలకు కూడా పందిళ్ళు వేసి భాజా భజంత్రీలతో వేద పండితులు నిర్ణయించిన వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో వేదమంత్రోచరణలతో దేవతా పూజా పునస్కారాలు జరిగేందుకు ఆనాటి తొలి అంకురార్పణ ప్రామాణికమని ఆయన తెలియజేశారు. ఈరోజు భారీ బహిరంగ సభలు పెడుతున్నారంటే భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో ప్రాణాలర్పించి స్వాతంత్ర సమరయోధులుగా పోరాడి కీర్తిశేషులు అయిన మహాత్మా గాంధీ సర్దార్ పటేల్ సుభాష్ చంద్రబోస్ భగత్ సింగ్ అల్లూరి సీతారామరాజు అజాద్ చంద్రశేఖర్ వంటి నాయకుల పాత్ర కీలకమైందని ఏ దేశమేగినా ఎందు కాలిడినా మనం భరతమాత తో పాటు స్వాతంత్ర పోరాట యోధులు అందరినీ మనం అంతఃకరణ శుద్ధిగా స్మరించుకోవాలన్నారు. విద్య బోధించే కళాశాలలు ఎన్ని ఉన్న విద్యతోపాటు జీవితంలో స్థిరపడేందుకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునేందుకు కోచింగ్ ఇస్తూ ఇంటర్వ్యూలు అటెండ్ అయ్యే విధంగా శిక్షణ ఇవ్వటం జరుగుతుందని ఆ ఘనత వన్ అండ్ ఓన్లీ మన కెవిఆర్ సంస్థదే అని అన్నారు.

# రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

**గన్నవరం,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును.. రేపు అనగా గురువారం ఉదయం 09:00 గంటల నుంచి మధ్యాహ్నం 13:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు పామర్తి నగర్, రావణమ్మ చెరువు, రాజీవ్ కాలనీ, ఎస్ టి బి ఎల్ కాలనీ, మల్లికార్జున స్కూల్ రోడ్డు ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు,పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

# సీటీ స్కాన్ ఫిలిం ఇవ్వని సిబ్బంది..

**-వ్యాధి నిర్ధారణలో వైద్యులకు ఇబ్బందులు.**



**కాకినాడ,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం వందలాది మంది రోగులు వైద్యులు మెరుగైన సేవలందిస్తారనే నమ్మకంతో తరలివస్తున్నారు. కానీ సీటీ స్కానింగ్ ఫిలింను సిబ్బంది ఇవ్వక పోవడం వల్ల వ్యాధి నిర్ధారణలో వైద్యులు ఇబ్బందులు పడుతున్నారు.దీనితో స్కానింగ్ అవసరమైన రోగులు ప్రైవేట్ క్లినిక్స్ వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడింది.ఆసుపత్రి లోని సీటీ స్కాన్ పనితీరు అగమ్య గోచరంగా మారింది.వైద్యం కోసం వచ్చే రోగులను వ్యాధిని నిర్ధారణ నిమిత్తం సీటీ స్కాన్ కోసం డాక్టర్లు పంపుతున్నారు. సీటీ స్కానింగ్ చేసిన తర్వాత ఫిలిం ఇవ్వడం లేదు. దాంతో డాక్టర్లు ఫిలిం రిపోర్ట్‌లేక రోగనిర్ధారణ చేయలేకపోతున్నారు. సీటీ స్కాన్కు వెళ్లిన రోగికి ఫిలిం పోవడం వల్ల వ్యాధి నిర్ధారణ జరగడం ఆలస్యం అవుతోంది. వైద్యం చేసేందుకు వైద్యులు నిరాకరిస్తున్నారు. అలాగే ఎంఆర్ఐ విభాగంలో ఫిలింను 5వందలు కడితే ఇస్తున్నారు. అదే విధంగా సీటీ స్కాన్ ఫిలిం ఇస్తే రోగికి వైద్య సేవలు అందుతాయని రోగి తాలూక బంధువులు తెలియజేస్తున్నారు. సర్జికల్ విభాగంలో సర్జన్ లేక పోవడం వల్ల ఆ కేసును విశాఖ కెజిహెచ్కి రిఫర్ చేస్తున్నారు. దీని వల్ల రోగి తాలూక బంధువులు సుమారు మూడు రోజుల పాటు విశాఖలోనే గడపాల్సి వస్తోంది. మెడికల్, డెంటల్, న్యూరో వంటి కేసులలో వ్యాధి నిర్ధారణ జరగాలంటే ఫిలిం తప్పనిసరి కాగా 3వందలు చెల్లించి తీసుకునే వెసులుబాటు కల్పించాలని వేడుకుంటున్నారు. ఈ ఫిలిం తీసేందుకు గాను బయట లాబ్స్లో సుమారు 2వేల వరకు వసూలు చేస్తున్నారని రోగులు చెబుతున్నారు. ఈ సమస్య పైన జిల్లా కలెక్టర్,ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని రోగులు వారి తాలూకు బంధువులు కోరుతున్నారు.

# ప్రతిభకు దక్కిన గౌరవం

**-జాతీయ స్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు కు ఎంపికైన డా.కె.అప్పారావు**



**మైలవరం,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,మైలవరం పట్టణంలోని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కంది మళ్ల అప్పారావు ప్రతిభకు అరుదైన గౌరవం దక్కింది. ఆయన జాతీయ స్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు కు ఎంపికయ్యారు. గుర్తింపు పొందిన కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కాంపిటెన్స్ ఇండియా వారు సెప్టెంబర్ 5న హైదరాబాద్ లో నీతి అయోగ్ వారిచే ప్రధానం చేశారు. జాతీయ స్థాయిలో ఈ ఎంపిక కు 1800 మందికి పైగా అప్లై చేయగా 395 మంది మాత్రమే అర్హత సాధించారు. ఈ ఎంపిక ప్రమాణాల ప్రకారం 52 మంది ని మాత్రమే ఎంపిక చేసి ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ ఎంపికలో సర్వీసు, టీచింగ్ , రీసెర్చ్, ఇన్నోవేటివ్ ప్రాక్టీస్ లో వారు చేసినటువంటి విశేషమైన కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు బహుకరించినట్లు కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జె.యన్.టి.యు జి.వి, ఇన్చార్జ్ వి.సి, డా. డి.రాజ్యలక్ష్మి, సి-డాక్ సైంటిస్ట్ -ఎఫ్, ఎం.కుమార్, డేటావ్యాలీ సి.ఈ.ఓ పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు ని లకిరెడ్డి బాలిరెడ్డి కళాశాల యాజమాన్యం, అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# శ్రీసీతారామస్వామి దేవస్థాన పాలకమండలి ప్రమాణస్వీకారం..



**కాకినాడ,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** ప్రఖ్యాతి గాంచిన మెయిన్ రోడ్డులోని శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం ఆలయ నూతన పాలక వర్గం బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. ఫౌండర్ చైర్మన్ గా పులవర్తి విశ్వనాథం,సభ్యులుగా ఎమ్. సుబ్బలక్ష్మి, ఎమ్.వీరలక్ష్మి,తురగా సూర్యారావు, టి. ఎల్లమ్మ, సిహెచ్. వీరబాబు, ఎమ్. సతీష్, పులవర్తి కుమార్, టి. నాగమణి,ఎమ్. నరేష్,మొత్తం 10మంది ప్రమాణ స్వీకారం చేశారు.దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఫణి, ఈవో వెంకటేశ్వరరావు వీరితో ప్రమాణం చేయించారు. తోట సుధీర్, గ్రంధి బాబ్జి, బాదం బాలకృష్ణ, మల్లిపూడి వీరు, బచ్చు శేఖర్,తదితరులు హాజరయ్యారు.



**ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్ తదితరులు**

-విజయవాడ,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :

# కొలన్ హన్మంత్ రెడ్డి ప్యానెల్ ఘన విజయం




**జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 10, (వార్తాప్రభ)** : జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 10-సీ లోని విజయ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ కమిటీ (ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ) ఎన్నికలు మంగళవారం కాలనీలోని కల్చరల్ సెంటర్ హాల్ లో జరిగాయి. ఈ ఎన్నికల్లో కొలన్ హన్మంత్ రెడ్డి ప్యానెల్ ఘన విజయం సాధించింది. ఆయన ప్యానెల్ తరపున పోటీ చేసిన 11 మందిలో 10 మంది విజయం సాధించారు. కొలన్ ప్యానెల్లో ఎస్సీ, ఎస్టీ క్యాటగిరీ లో నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి విజయం సాధించారు. మాజీ మంత్రి రెడ్యానాయక్ పై ఆయన గెలుపొందారు. విమెన్ క్యాటగిరీ వి. సీతామాధురి, ఓపెన్ క్యాటగిరీ పి.గాయత్రీ లత, కే ముత్యంరెడ్డి, పి.ర వీంద్ర, వై.రంగారావు, ఎం.సురేందర్రెడ్డి, ఎన్.సూర్యప్రకాశరావు, ఏ.సందీప్రెడ్డి, కొలన్ హన్మంత్ రెడ్డి గెలుపొందారు. రంజిత్రెడ్డి ప్యానెల్ లో అనుపమరెడ్డి ఒక్కరే విజయం సాధించారు. ఇదిలా ఉండగా మొత్తం 304 ఓట్లకు గాను 227 ఓట్లు పోలయ్యాయి. రంజిత్ రెడ్డి ప్యానెల్, హన్మంత్ రెడ్డి ప్యానెల్ ఈ ఎన్నికల్లో పోటీ చేశాయి. మేనేజింగ్ కమిటీలో 11 మంది కార్యవర్గ సభ్యులకు గాను ఈ ఎన్ని కలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారంతా మరో సమావేశం ఏర్పాటు చేసుకుని చీఫ్ అడ్వైసర్ గా(నగర్ కర్నూల్ ఎంపీ) మల్లు రవి, అధ్యక్షులు గా కొలన్ హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎన్ సూర్య ప్రకాష్ రావు, జనరల్ సెక్రెటరీగా ఏ సందీప్ రెడ్డి, కోశాధికారిగా వి. సీతామాధురి, కమిటీ మెంబర్లగా కె. ముత్యం రెడ్డి, పి. రవీంద్ర, ఏం. సురేందర్ రెడ్డి, పి. గాయత్రీలత, సి. అనుపమ రెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సినీ, రాజకీయ పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## 'కేటీఆర్ కు దమ్ము, ధైర్యం ఉంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేయాలి'

**టీపీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్ యాదవ్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు దమ్ము, ధైర్యం ఉంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో పోటీ చేయాలని టీపీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్ యాదవ్ బుధవారం సవాల్ విసిరారు.రహమత్ నగర్ డివిజన్, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ నేతల బూత్ మీటింగ్ లో కేటీఆర్ లంగాలు కాంగ్రెసోళ్లు, లంగా పనులు కాంగ్రెసోళ్లు చేస్తారని చేసిన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.వెంటనే ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని కాంగ్రెస్ పార్టీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.అతి తక్కువ కాలంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇప్పటికి వరకు కోట్లాది నిధులతో అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిపై కేటీఆర్ పోటీ చేసి గెలిస్తే తాము లంగాలమని భావిస్తామని, లేకపోతే కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు లంగాలు అని ఒప్పుకోవాలని సూటిగా ప్రశ్నించారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మరియు జిఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,





**జవహర్ నగర్, సెప్టెంబర్ 10:(వార్త ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8 వ డివిజన్ లో ఎస్ డి ఎఫ్ నిధులతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మరియు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో గత పది సంవత్సరాలు అభివృద్ధి కుంటపడిందన్నారు. ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, సహకారంతో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లా వినయ్ కుమార్, నాయకులు రాజు యాదవ్, లక్ష్మణ్ నాయక్, యాదగిరి, బాలరాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గొందళి సమాజ్ సంఘం సమగ్ర నివాదికను బీసీ కమిషన్ చైర్మెన్ కు అందజేసిన ఏక్నాథ్ దున్గే

**కూకట్ పల్లి, సెప్టెంబర్10(వార్తాప్రభ):**గొందళి సమాజ్ సమగ్ర నివేదికను బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు అందజేసిన గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్నాథ్ దున్గే.బుధవారం ఖైరతాబాద్ లోని బీసీ కమిషన్ కార్యాలయంలో వారి సంఘం సభ్యుల పూర్తి వివరాల నివేదిక పత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఏక్నాథ్ దున్గే మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తాము తమ కుల సంఘం ను బిసి జాబితాలో చేర్చాలని అనేక విజ్ఞప్తులు గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి సైతం అందజేసి వారి సంఘం సభ్యుల పూర్తి నివేదిక పత్రాలను బీసీ కమిషన్ కార్యాలయానికి అందజేయడం జరిగింది. సానుకూలంగా స్పందించిన బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ తమ సమస్యను సానుకూలంగా విని సమస్యను ముఖ్యమంత్రిని దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో గొందళి సమాజ సంఘం సభ్యులు యు. సందీప్,పి.సంజయ్,జి.దత్తురావు, జి.అనిల్ డి.అశోక్,జి.దయానంద్, జి.సంజయ్,జి.అనిల్ కర్వన్,జి. మారుతి రావు,జి.విఠల్ రావు. తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండువ గా సాగిన నారీ శక్తి పర్వం

**జయంతి వేడుకల్లో పాల్గొన్న కన్వీనర్ సీమా జైన్**







**హైదరాబాద్ సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి):** నారీ శక్తి పర్వం వేడుకలు కన్నుల పండువ గా సాగాయి. అగర్వాల్ సమాజ్ తెలంగాణా ప్రతి సంవత్సరం నిర్వహించేలా ఈ సంవత్సరం కూడా మహారాజా శ్రీ అగ్రసేన్ మహారాజ్ జయంతి మహోత్సవాన్ని సెప్టెంబర్ 22న న శంషాబాద్ జిల్లా క్లాసిక్ కన్వెన్షన్-3లో నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి అగర్వాల్ సమాజ్ తెలంగాణ ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ రీతూ అగర్వాల్, వైస్ చైర్మన్ డింపుల్ అగర్వాల్, ఆర్తి అగర్వాల్ ఆధ్వర్యంలో శ్రీ అగ్రసేన్ నారీ శక్తి మహిళా ఉత్సవాన్ని బుధవారం అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో అన్ని మహిళా శాఖల పదాధికారిణులు పాల్గొన్నారు. అగ్రసేన్ జయంతి ప్రధాన సంయోజకురాలు, సంయుక్త మంత్రి డాక్టర్ సీమా జైన్, సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా , కల్చరల్ కమిటీ ఛైర్మన్ రీతూ అగర్వాల్, డింపుల్ అగర్వాల్, రజని అగర్వాల్, ఆర్తి అగర్వాల్, అనూ కేడియా, అంజనీ అగర్వాల్, కపూర్చన్ గుప్తా, నవీన్ అగర్వాల్, అడ్వైజర్ బద్రి విశాల్ బన్సల్, హరీష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. సమాజ్ లోని అన్ని శాఖల పదాధికారిణులు ఈ మహిళా ఉత్సవంలో పాల్గొన్నారు.

# "హెచ్ఐవి,ఎయిడ్స్"పై అవగాహన అవసరం!!

- ఎయిడ్స్ అంటువ్యాధి కాదు.. నివారించవచ్చు
- ఎయిడ్స్ మహమ్మారిని తరిమి కొడదాం
- ప్రిన్సిపల్ జై కిషన్ ఐసిటిసి కౌన్సిలర్ శంకర్







**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)**హెచ్.ఐ.వి వ్యాధి పట్ల యువత, విద్యార్థులు హెచ్.ఐ.వి పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల హెచ్.ఐ.వికి గురికాకుండా చూసుకోవచ్చని, చికిత్స కన్నా నివారణ మంచిదని తెలిపారు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్, ఐసిటిసి కౌన్సిలర్ శంకర్. ఈ మేరకు బుధవారం డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ హెచ్ఐవి వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ..... ప్రభుత్వ ఆసుపత్రులలో హెచ్.ఐ.వి పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని అలాగే పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. హెచ్.ఐ.వి. ఉందనే కారణంతో వివక్ష చూపకూడదన్నారు. వైద్యుల సలహాలు పాటించినట్లయితే ఎటువంటి ఆరోగ్య పరమైన ఇబ్బందులు లేకుండా జీవితం కొనసాగించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సాంబశివరావు, లెక్చరర్లు సుబ్బారావు, కిరణ్మయి, నరేష్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణులపై దాడులు, దూషణలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం**



**సూరారం,సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** : బ్రాహ్మణులపై జరుగుతున్న దాడులు, దూషణలు, కులవివక్షాత్మక వ్యాఖ్యలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి, సూరారం సీఐ సుధీర్ కృష్ణలకు శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఫిర్యాదు సమర్పించారు. శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ దరఖాస్తులో వివరించిన ప్రకారం %-%దొమ్మరి పోచంపల్లి గ్రామం (డుండిగల్ పీఎస్ పరిధి)లో బ్రాహ్మణుడు ఆలయ గర్భగుడిలో పూజలు చేస్తున్న సమయంలో, ఒక వ్యక్తి అక్రమంగా గర్భగుడిలోకి ప్రవేశించి ఆయనపై దాడి చేశాడనీ, సూరారం కాలనీ సంతోష్నగర్ (సూరారం పీఎస్ పరిధి)లో సంఘం ప్రధాన కార్యదర్శి నిట్టల వెంకట వీరభద్ర సుబ్రహ్మణ్య స్వామి ఇంటిపై ఇంటిపక్కవారు పలుమార్లు దాడులు చేయడంతో పాటు. అసభ్య పదజాలంతో దూషణలు చేయడం, వ్యక్తిగతంగా అవమానించడం, శారీరక%-%మానసిక వేధింపులకు పాల్పడడం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో పలు ఫిర్యాదులు ఇచ్చినా, వారిలో ఎటువంటి మార్పు లేదని తెలిపారు. ఈ ఘటనలు శాంతి భద్రతలకు ముప్పు కలిగిస్తుండటంతో పాటు, బ్రాహ్మణ సమాజ గౌరవం దెబ్బతింటోందని పేర్కొన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంఘ సభ్యులకు రక్షణ కల్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని గోగులపాటి కృష్ణమోహన్ ఫిర్యాదులో కోరారు. ఈ సందర్భంగా ఏసిపి శంకర్ రెడ్డి ఫిర్యాదుపై స్పందిస్తూ కులపరమైన దూషణలు, వ్యక్తిగత దాడులను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేదిలేదని, నిందితులపై చట్టపరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఫిర్యాదు అందజేసిన వారిలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, సంఘ సభ్యులు గడ్డం రాంబాబు, సంఘం ప్రధాన కార్యదర్శి నిట్టల వెంకట వీరభద్ర సుబ్రహ్మణ్య స్వామి, కార్యదర్శులు రాచపూడి ప్రభాకర్, సింహాచలం శ్రీధరాచార్యులు, హరి రాఘవేంద్ర, అచ్యుతుని ఫణీంద్ర, గడ్డం గోవర్ధన్, వెంకటరమణ చారి, కులకర్ణి వెంకటరావు, లవ్లేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు

**ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,**



**జవహర్ నగర్, సెప్టెంబర్ 10:(వార్తా ప్రభ)**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన మహిళ ధైర్యశాలి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా జవహర్ నగర్ లో చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమకారుని మరియు వీరవనిత ధైర్యశాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుతాడి సాయి, కాంగ్రెస్ నాయకులు బింగి సతీష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వినయ్ కుమార్,రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్

## అంగన్వాడీలో అన్నప్రాసన!!

- చిన్నారులకు తల్లిపాలు ఎంతో అవసరం
- అంగన్వాడీ టీచర్ రజిత





**పెద్దపల్లి/ గోదావరిఖని సెప్టెంబర్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నగర పాలక సంస్థ 38వ డివిజన్లోని ఇందిరానగర్ అంగన్వాడీ కేంద్రంలో 6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించామని అంగన్వాడీ టీచర్ రజిత తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిపాలు ప్రాముఖ్యతను, అనుబంధ ఆహార అవసరాన్ని గురించి అవగాహన కల్పించినట్లు, ఆరు నెలల వయసులోపు చిన్నారులకు తల్లిపాలు శ్రేయస్కరమని, పిల్లలకు బాలామృతం వంటి బలవర్ధక ఆహారాన్ని అందించి, వారి ఆరోగ్యం, బరువు ఎత్తులను పోషణ్ యాప్ లో నమోదు చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా, ఏఎన్ఎం శారద, ఆశ, మమత, బానమ్మ, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మియాపూర్ చౌరస్తాలో "సీఎంఆర్ షాపింగ్ మాల్" నూతన బ్రాంచ్ శుభారంభం





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 10 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ చౌరస్తా లో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్ షాపింగ్ మాల్ ను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,ప్రముఖ సినీతార మృణాల్ ఠాకూర్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సీఎంఆర్ అధినేత వెంకటరమణ నాయకులు మాధవరం జగదీశ్వర్ రావు,మాధవరం రామారావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గంగాధర్,హరి కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామం లో గల ప్రభుత్వ హైస్కూల్ గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు విద్యారంగంలో చేసిన విశిష్ట సేవలు, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో చూపిన కృషికి గుర్తింపుగా బుధవారం బీజేపీ మెడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చేరుకుపల్లి భరత్ సింహా రెడ్డి ఆయన ను ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ హైస్కూల్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి, పాఠశాలలోని మౌలిక సదుపాయాలను పరిశీలించారు.

## ఘనంగా చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు

**వేములవాడ, సెప్టెంబర్ 10:** (వార్తాప్రభ)వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో తెలంగాణా వీరనారి, రజకుల స్ఫూర్తిప్రదాత చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.

# ఎడిటోరియల్

## ఈ ట్రంప్ బుద్ధి మారదా?

ఈరోజు ఉదయం వరకూ మోడీ తనకు బెస్ట్ ఫ్రెండ్.. సుంకాలు తగ్గించేందుకు చర్చలు జరుపనున్నట్టు ట్రంప్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం.. దానికి మోడీ కూడా స్వాగతించడం జరిగిపోయింది. సాయంత్రానికే ప్లేటు ఫిరాయించాడు డొనాల్డ్ ట్రంప్. ఏకంగా భారత్ పై 100 శాతం సుంకాలు విధించండి అంటూ యూరోపియన్ యూనియన్ దేశాలకు సూచించాడు. దీంతో ట్రంప్ బుద్ధి ఇక మారదు.. తిక్కలోడు అంటూ అందరూ తిట్టిపోస్తున్నారు.రష్యాపై ఆర్థిక ఒత్తిడి పెంచడం ద్వారా ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించాలనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యూహాలు భారత్-అమెరికా వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపుతున్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేసే వరకు భారత్, చైనా నుంచి దిగుమతులపై 100 శాతం సుంకాలు విధించాల్సిందిగా ట్రంప్ యూరోపియన్ యూనియన్ (%జుఖ%) దేశాలను కోరారు. ఇది రష్యాపై ద్వితీయ ఆంక్షల వ్యూహంలో భాగం.ట్రంప్ సూచనల వెనుక రష్యాను ఆర్థికంగా ఒంటరి చేయాలనే స్పష్టమైన లక్ష్యం ఉంది. రష్యా నుంచి ఇంధనాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా రష్యా ఆర్థిక వ్యవస్థను మరింత దెబ్బతీయవచ్చని ఆయన భావిస్తున్నారు. ఈ విషయంలో అమెరికాతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని యూరోపియన్ యూనియన్ అధికారులు పేర్కొన్నారు. అయితే భారత్, చైనా వంటి ప్రధాన మార్కెట్లపై ద్వితీయ ఆంక్షలు విధించడం వల్ల గ్లోబల్ వాణిజ్య రంగంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు.ట్రంప్ ప్రతిపాదనలు గనుక అమలైతే, ముఖ్యంగా ఐటీ, ఔషధాలు, ఆటోమొబైల్ రంగాల్లో భారత ఎగుమతులకు కొత్త సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే భారత్‌పై 50 శాతం సుంకాలు అమలులో ఉండగా, తాజా ప్రతిపాదనలు ఈ భారాన్ని రెట్టింపు చేస్తాయి. రష్యా-చైనా-భారత్ దేశాల మధ్య పెరుగుతున్న ఆర్థిక సహకారం, ఇటీవల జరిగిన సమ్మిట్ సమావేశాల నేపథ్యంలో పశ్చిమ దేశాల ఒత్తిడి మరింత పెరగవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఒకవైపు భారత్‌పై తీవ్ర సుంకాలు విధించాలని ట్రంప్ సూచిస్తూనే, మరోవైపు ప్రధాని మోదీని తన స్నేహితుడిగా అభివర్ణించారు. వాణిజ్య అడ్డంకులను తొలగించడంపై చర్చలు జరుపుతామని తన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. దీనిపై మోదీ కూడా సానుకూలంగా స్పందిస్తూ, ట్రంప్‌తో మాట్లాడతానని, రెండు దేశాల భవిష్యత్తు కోసం కలిసి పనిచేస్తామని తెలిపారు.

## శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో దసరా ఉత్సవాలకు సిద్ధం

- ఈనెల 22వ తేదీ నుండి వచ్చేనెల రెండో తేదీ వరకు దసరా నవరాత్రి మహోత్సవాలు
- ఉత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్నశ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఈనెల 22వ తేదీ నుండి వచ్చేనెల రెండో తేదీ వరకు దసరా నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నామని ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ లు తెలిపారు,, బుధవారం మిల్క్ ఫ్యాక్టరీ ఎదురుగా భీమవరం పేట వద్ద వేంచేసియున్న శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఈ కార్యక్రమ బ్రోచర్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వస్తి శ్రీ చాంద్రమానేనా శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఆశ్వీజ శుద్ధ పాడ్యమి ప్రభృతి ఈనెల 22 సోమవారం నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు భీమన వారి పేట లో వేంచేసి ఉన్న శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ విజయ దుర్గ అమ్మవారికి దసరా నవరాత్రి మహోత్సవములు అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు, 22వ తేదీ ఉదయం గణపతి పూజతో ప్రారంభమై కలిసి స్థాపన కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు, 22వ తేదీ శ్రీ విజయ దుర్గా దేవిగా, 23వ తేదీ శ్రీ గాయత్రీ దేవిగా, 24వ తేదీ శ్రీ అన్నపూర్ణాదేవిగా 25వ తేదీ శ్రీ చండీ దేవిగా, 26వ తేదీ శ్రీ మహాలక్ష్మి దేవిగా, 27వ తేదీ శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా, 28వ తేదీ శ్రీ బాలా త్రిపుర



సుందరీ దేవిగా, 29వ తేదీ మూల నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతీ దేవిగా, 30వ తేదీ శ్రీ దుర్గా దేవిగా, ఒకటవ తేదీ శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా, రెండవ తేదీ శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు విజయ దుర్గ అమ్మవారు దర్శనమిస్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు, ప్రతిరోజు ఉదయం ఏడు ముప్పై నిమిషాలకు ప్రథమ పూజ 9 గంటల 30 నిమిషాల నుండి రెండు పర్యాయాలు కుంకుమ పూజ నిర్వహిస్తామని అనంతరం చండీ హోమం పూర్ణాహుతి రాత్రి 8 గంటలకు సెమీ పూజ జరుగునని ఈ సందర్భంగా వారు తెలిపారు, అనంతరం ప్రతిరోజు భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆలయ కమిటీ వారి పర్యవేక్షణలో నిర్వహించబడతాని అన్నారు, ఈ బ్రోచర్ ఆవిష్కరించిన వారిలో ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ, ఆలయ అధ్యక్షులు వెన్నం రజిని కుమార్ తదితరులు ఉన్నారు,

## 44వ డివిజన్లో రూ. 17 లక్షలతో అభివృద్ధి పనులు

**44 వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి**



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 10: (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక 44 డివిజన్ అభివృద్ధి పనుల్లో భాగంగా 17 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టామని 44 డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి చెప్పారు. బుధవారం గంజి యలమందయ్య వీధి పక్కన రేషన్ డిపో సందు సైడ్ డ్రైన్స్, సిసి రోడ్డు 9 లక్షల 88 వేల రూపాయల వ్యయంతో, నాలుగు స్తంభాల సెంటర్ నాగేంద్ర స్వామి కొండపైన సైడ్ వాల్ రేజింగ్, స్టెప్స్, సైడ్ డ్రైన్స్ రూ.7 లక్షల 41 వేల రూపాయల వ్యయంతో చేయనున్న అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ రత్నకుమారి మాట్లాడుతూ 44వ డివిజన్ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా తాము పని చేస్తున్నట్లు చెప్పారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి నాయకత్వంలో డివిజన్ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు వివరించారు. తెలుగుదేశం నాయకులు మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ ఎంపీ కేశినేని చిన్ని, పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి నేతృత్వంలో 44వ డివిజన్ ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా తాము అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు వీరంకి సత్యనారాయణ, ఏ ఈ రామకృష్ణ, ఇమ్యూనిటీ సెక్రటరీ నాగమల్లేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్ శివ, కాంట్రాక్టర్ బత్తుల వెంకటేష్, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించండి

**నగరంలోని రోడ్లన్నిటిలో గుంతలు లేకుండా చర్యలు తీసుకోండి**

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, నగరంలోని రోడ్లన్నిటిలోనూ గుంతలను పూడ్చాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఏఎస్ రామారావు రోడ్, క్రిస్తురాజు పురం, లొయోల కాలేజ్ రోడ్, పంట కాలవరోడ్, పటమట ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కంపాక్టర్ బిన్ లోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, నగరంలోని రోడ్లన్నిటిలోనూ గుంతలు పూడ్చాలని, ఎప్పటికప్పుడు గుంతలు లేని నగరంగా విజయవాడ ను ఉంచాలని, అభివృద్ధి కార్యక్రమాలైనా, మరమ్మతులైన చేపట్టినప్పుడు ఖచ్చితంగా బ్యారిగేట్లు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, బ్యారిగేట్లు లేనిదే పనులు చేపట్ట రాదని అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారుల్లోని డివైడర్ల వద్ద సక్రమంగా పారిశుధ్య నిర్వహణ జరిపించాలని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, అధికారులను ఆదేశించారు.తదుపరి పటమట లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వసతుల్ని కల్పించాలని, వసతుల్లో ఎటువంటి మరమ్మతులు లేకుండా చూసుకోవాలని, ఆహారంలో నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## బీ టీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భవానిపురం 43 వ డివిజన్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసు రోడ్డు, వీ ఎం సీ కళ్యాణ మండపం రోడ్డు, హెచ్ ఆర్ టీ రెసిడెన్సీ వెనుక వైపున రోడ్లకు సుమారు రూ 97 లక్షల 19 వేల వ్యయంతో చేపట్టనున్న బీ టీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సుజనా చౌదరి కూటమినేతలతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ లోని అన్ని డివిజన్ ల అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. సాధ్య సాధ్యలను పరిశీలించి, ప్రయత్న లోపం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని అందించడమే తన లక్ష్యమన్నారు. ఈ ఈ జే శ్రీనివాస్, డీ ఈ పురుషోత్తం, ఎ ఈ ఖలీల్ భాష టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు,కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి, కూటమి నేతలు, బొల్లేపల్లి కోటేశ్వరరావు, పగడాల కృష్ణ, విశ్వేశ్వరరావు, యేదుపాటి రామయ్య, పత్సవ మల్లికార్జున, మొరబోయిన రాంబాబు, అబ్దుల్ ఖాదర్,బ్రహ్మారెడ్డి, మంగళపురి మహేష్, సుజనా మిత్రా కోఆర్డినేటర్ దుర్గా రెడ్డి, దొడ్ల రాజా తదితరులు పాల్గొన్నారు.



## నిత్య అన్నప్రసాద వితరణ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుమ్మరిపాలెం సెంటర్ లో నూతనంగా నిర్మించిన నిత్య అన్నప్రసాద వితరణ నూతన భవనాన్ని ఎం ఎల్ ఎ సుజనా చౌదరి ప్రారంభించారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుజనా మాట్లాడుతూ అన్నార్తులకు అండగా నిలుస్తున్న లయన్స్ క్లబ్ మరియు ట్రస్ట్ చైర్మన్ లయన్ దేవినేని జోని కుమారి సేవలను కొనియాడారు. గత నాలుగు ఏళ్లుగా విజయవంతంగా అనేక వేలమందికి అన్నదానం చేయటం శుభ పరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషాన్నిచ్చిందని అన్నార్తుల ఆకలి తీరుస్తూ ఎంతోమంది కడుపు నింపుతున్న లయన్స్ డిస్ట్రిక్ట్ 316 డి విజయాభవ సర్వీస్ ట్రస్ట్ వారికి తమ సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు.. కార్యక్రమంలో ట్రస్టు కార్యవర్గ సభ్యులు దేవినేని జోని కుమారి, గార్లపాటి విద్యావతి, ప్రెసిడెంట్ మూల్పూరి ఉపేంద్ర,



మొక్కల గడ్డ భాస్కరరావు, తట్టి అర్జునరావు, దేవినేని కిషోర్ కుమార్, నెక్కంటి వివి సత్య ప్రసాద్, మద్దినేని చక్రధర్, గోన సాంబశివరావు, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్, మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్ , కూటమి నేతలు పితాని పద్మ, కే శివ శర్మ, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను సంరక్షిద్దాం!!



కనువిందు చేసేద్దాం
మనసులను కదిలిద్దాం
వానలను కురిపిద్దాం
చెరువులను నింపేద్దాం
పంటలను పండించి
కరువులను పోగొడుదాం
ఎండలను తగ్గిద్దాం
చల్లంగా ఉంచుదాం
భూలోక స్వర్గంగా
మనమంతా మార్చుదాం
చేయి చేయి కలుపుదాం
చెట్లను సంరక్షిద్దాం
ప్రాణదాతలు మనకవి
నరకడం మానేద్దాం
చెట్టు విలువ తెలుసుకో
పరిరక్షణ పూనుకో
పొంచి ఉన్న ప్రమాదం
పసిగట్టి దాటుకో
మొక్కలను నాటుదాం
తరువులను పెంచుదాం
కాలుష్యం తరిమేసి
ఆరోగ్యం పంచుదాం
పచ్చదనం నింపుదాం
చక్కదనం చూపుదాం

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, 9966414580

## నగరంలోని అన్ని రాజకీయ పార్టీల అన్ని రంగాలకు చెందిన సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు అన్ని యూనియన్స్ వారితో నగర సీ పి సమావేశం

విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)దసరా శరన్నవరాత్రి, విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలను పురస్కరించుకుని బుధవారం పోలీసు కమిషనర్ వారి కార్యలయం లో ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అధ్యక్షతన విజయవాడ నగరంలోని అన్నీ రాజకీయ పార్టీలు, వివిద రంగాలకు చెందిన సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరియు అన్ని యూనియన్స్ ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ నేపధ్యంలో నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ..... గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఆదునిక టెక్నాలజీని ఉపయోగించుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన అమ్మవారి దర్శనం జరిపించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండే విధంగా హోల్డింగ్ ఏరియాలను ఏర్పాటు చేస్తూ పటిష్టమైన బంధోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ దసరా



శరన్నవరాత్రి ఉత్సవాల సంధర్భంగా సిబ్బంది అందరూ బంధోబస్త్ విధులలో నిమగ్నమై ఉంటారు. కావున అన్ని రాజకీయ వివిద రంగాలకు చెందిన సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు , అన్నియూనియన్స్ వారు ఈ దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో తమ తమ సంస్థల కార్యక్రమాలను వాయిదా వేసుకుని మన రాష్ట్ర పండుగ అయిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగే విధంగా పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాలు ఘనంగా జరగడాని తమ వంతు సహకారంగా స్వచ్ఛంధంగా పాల్గొని సేవలు అంధిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డి.సి.పి. అడ్మిన్ శ్రీమతి కె.జి.వి.సరిత , ఏ.డి.సి.పి. జి.రామకృష్ణ , పశ్చిమ ఏ.సి.పి. ఎన్.వి.దుర్గా రావు , ఎస్.బి.ఇన్స్పెక్టర్లు పి.సత్యానందం , డి.వి.రమణ , అన్నీ రాజకీయ పార్టీలు, వివిద రంగాలకు చెందిన సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరియు అన్ని యూనియన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నిక కేవలం వ్యక్తి ఎన్నిక కాదు నిమ్న వర్గాల గౌరవానికి సంబంధించిన విషయం బలహీనవర్గాల విజయం

***బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కోశాధికారి బలివాడ శివకుమార్ పట్నాయక్***



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం ఉప రాష్ట్రపతి బాధ్యతలలో ప్రధానమైనవి కానీ కాంగ్రెస్ పార్టీ ఈ బాధ్యతల్ని రాజకీయ కోణాల్లో చూడటం బాధాకరం సామాజిక న్యాయం పట్ల నెహ్రూ కుటుంబానికి ఉన్న హేళన భావజాలాన్ని రాహుల్ గాంధీ కొనసాగిస్తున్నారని రాష్ట్ర బీజేపీ ఓ బి సి మోర్చా కోశాధికారి బలివాడ శివకుమార్ పట్నాయక్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఎస్సీ ఎస్టీ బిసి సమాజానికి దేశ అత్యున్నత పదవుల్లో ప్రాతినిధ్యం రావాలనే ఆకాంక్షలను బిజెపి కి అవకాశం ఉన్న ప్రతిసారి నెరవేరుస్తున్నదని అందుకే సకల జనుల పార్టీగా బిజెపి ని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. శ్రీ చంద్రాపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ "ఉప రాష్ట్రపతి" గా ఎన్నికవ్వడం దేశ ప్రజాస్వామ్యానికి ఒక పండుగ. సమాజ వాణి, హక్కులు, గౌరవం ప్రతిధ్వనించేలా పనిచేయాలని భారతీయ జనతా పార్టీ ఆశిస్తున్నదని రాధాకృష్ణన్ ఎన్నిక ద్వారా అర్థం అవుతుందని పట్నాయక్ తెలిపారు.ఇది వికసిత భారత్ వైపుకి కొన్ని అడుగులను ముందుకు వేస్తుందన్నారు. ఈ ఎన్నిక బిజెపి కి "సామాజిక న్యాయం పట్ల ఉన్న అంకితభావం." ను ప్రతిబింబిస్తుంది భారతీయ జనతా ఒబిసి మోర్చా సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారికి బిజెపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా గారికి ఎన్డీయే లో పార్టీలకు నాయకులకు ధన్యవాదములు తెలుపుతూ రాధాకృష్ణన్ కి ఆంధ్రప్రదేశ్ లో బిసి సమాజం తరపున శుభాకాంక్షలు తెలియచేస్తు హర్షం వ్యక్తం చేస్తున్నామని రాష్ట్ర కోశాధికారి , బిజెపి ఒబిసి మోర్చా బలివాడ శివకుమార్ పట్నాయక్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే సుజనా చౌదరి కు ఆహ్వానం



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సెప్టెంబర్ 22 నుంచి జరగనున్న దేవీ నవరాత్రి ఉత్సవాలకు (దసరా ) విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శా స న స భ్ యు లు యం ల వ ం చ లి సత్యనారాయణ ( సుజనా చౌదరి) ను ఇంద్రకీలాద్రి ఆలయ ఈ ఓ సీనా నాయక్ అర్చకులతో కలిసి ఆహ్వానించారు. ఎమ్మెల్యే సుజనా చౌదరిని బుధవారం తాడిగడప లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలయ ఈవో శీనా నాయక్ కలిశారు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందించారు. ఎమ్మెల్యేను వేద పండితులు ఆశీర్వదించి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు..

## నూకసాని బాలాజీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నమ్మి భాను ప్రకాష్ యాదవ్

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రకాశం జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీకి తెదేపా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ బి సీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ బుధవారం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బాలాజీ జన్మదినం సందర్భంగా విజయవాడ భవానీపురంలోని హరిత బెరంపార్కులో ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సితార సర్కిల్ వాటర్ ఫౌంటెన్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి.





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుమారు రూ 40 లక్షలతో సితార సర్కిల్ లో నిర్మాణం చేయనున్న వాటర్ ఫౌంటెన్ , గ్రీనరీ ,బ్యూటిఫికేషన్ పనులకు ఎమ్మెల్యే సుజనా చౌదరి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్,కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య,టీడీపీ సీనియర్ నాయకులు మైలవరపు దుర్గారావు, టీడీపీ నేత మైలవరపు కృష్ణ, బీజేపీ నాయకులు రెడ్డి పల్లి రాజు,లింగాల అనిల్, బెవర మురళి, షేక్ మధు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు..

## పిల్లా సుదర్శన రావుని సత్కరించిన రాజు సోలంకి జైన్



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బుద్దు వారి గుడి చైర్మన్ గా పదవీ బా ధ్ ్య త ల ు స్వీకరించిన పిల్లా సు ద ర్శ న రా వు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రాజు సోలంకి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు సోలంకి రాజేంద్ర కుమార్ జై న్ కి చెందిన టిక్కుల్ రోడ్డు లో ఆఫీసు లో శ్రీ గంగా పార్వతీ సమేత వసంత మల్లికార్జున స్వామి దేవస్థానం బుద్దు వారి గుడి చైర్మన్ కమిటీ సభ్యుల కు సత్కరించారు. చైర్మన్ పిల్లా సుదర్శన్ రావు ని ధర్మ కర్తలు ఉప్పాడ రాము సిహెచ్ చంద్రశేఖర్ నందే విజయలక్ష్మి గండికోట పుష్పావతి తదితరులను సత్కరించారు.

# మంత్రి ఆనం ను కలిసిన అబ్బూరి రమేష్ నాయుడు

**ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ గా అబ్బూరి రమేష్ నాయుడు నియామకం**

**అనుమసముద్రం పేట సెప్టెంబరు 10 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ గా నియామకమైన సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని తాడేపల్లి మంత్రి కార్యాలయంలో అబ్బూరి రమేష్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెదేపా పార్టీ సామాన్య కార్యకర్త నుండి రాష్ట్రస్థాయి పదవి వరించినందుకు అబ్బూరి రమేష్ నాయుడును ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ హోదాలో ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని మంత్రి రమేష్ కు సూచించారు. తన పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని రమేష్ నాయుడు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. 2024 ఎన్నికల సమయంలో అబ్బూరి రమేష్ నాయుడు మండలంలోని పార్టీ కార్యకర్తలను మండల నేతల,ను ఏకతాటిపైకి తెచ్చి ఆనం రామనారాయణ రెడ్డి విజయానికి క్రియాశీలకంగా వ్యవహరించారు. అలాగే టిడిపిలో సామాన్య కార్యకర్తగా తమ ప్రస్థానాన్ని మొదలుపెట్టిన అబ్బూరి రమేష్ నాయుడు మండలంలో అంచలంచెలుగా ఎదిగారు. గత 13 సంవత్సరాల నుండి ఏ ఎస్ పేట టిడిపి మండల కన్వీనర్ గా ఎనలేని సేవలందిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో కూడా మండలంలో టిడిపి పార్టీ క్యాడర్ ను అబ్బూరి కాపాడుకుంటూ వచ్చారు. ప్రస్తుతం అబ్బురికి రాష్ట్రస్థాయి పదవి తనకు వచ్చే విధంగా కృషిచేసిన మంత్రి ఆనం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఆనం ను కలిసిన వారిలో మండల ఉపాధ్యక్షుడు పులిమి సుధాకర్ రెడ్డి మండలంలో నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## ఎస్ ఓ ఎస్ బాక్సులపై విద్యార్థులకు అవగాహన

**విద్యార్థులను బాక్సుల వద్దకు తీసుకువెళ్లి వివరించిన టీచర్**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):**నిజ జీవితంలో జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, ఎస్ ఓ ఎస్ బాక్సులు ఎలా ఉపయోగపడతాయి అనే అంశాలపై కాచవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు ఉపాధ్యాయులు. ఉర్దూ ఉపాధ్యాయులు మహమ్మద్ ఇర్ఫాన్ పాషా ఆధ్వర్యంలో విద్యార్థులను ఎస్వోఎస్ బాక్స్ ల వద్దకు తీసుకువెళ్లి వాటిని ఎలా ఉపయోగించాలో వివరించారు. ఎస్ ఓ ఎస్ అంటే సేవ్ అవర్ సోల్ అని అర్థం. ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే,ఈ హెల్ప్‌లైన్ బాక్స్‌ల వద్దకు వెళ్లి అక్కడ కనిపించే బటన్‌ను లాంగ్ ప్రెస్ చేసి యాక్సిడెంట్ జరిగిందన్నట్లు వాయిస్ ఇవ్వాలి. వెంటనే మీ వాయిస్ సమీపంలో ఉన్న అంబులెన్స్, పోలీసుస్టేషన్, టోల్‌ప్లాజా, ఫైర్ స్టేషన్‌కు వెళ్తుంది. లోకేషన్‌కు చెప్పాల్సిన అవసరం లేదు. ఆటోమేటిక్‌గా వాళ్లకు లోకేషన్ వెళ్తుంది. వెంటనే అంబులెన్స్, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సహాయం అందిస్తారు. ఇలాంటి విషయాలపై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తుండటం పై టీచర్లు తమ నిబద్ధతను చాటుకున్నారు.

## నేపాల్ లో చిక్కుకున్న తెలుగు వారిని స్వదేశానికి తీసుకొచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం - ఎంపి బాలశౌరి



**మచిలీపట్నం సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి):**మన పక్కనే ఉన్న పొరుగు దేశం నేపాల్ లో ఏర్పడిన సంక్షోభంలో చిక్కుకున్న మన తెలుగు వారిని వనక్కి తెసుకోచ్చేందుకు విదేశాంగ శాఖతో సమన్వయం చేయాలనీ జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారని, అందుకనే అనంతపురం లో జరుగుతున్న సూపర్ సిక్స్ సభకు బయలుదేరి కూడా వెనక్కి వచ్చి విదేశాంగ శాఖతో సమన్వయం చేస్తున్నామని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు, లోక సభలో జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ వల్లభనేని బాలశౌరి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం నేపాల్ లో జరుగుతున్న పరిస్థితులపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారని, ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు సుమారుగా 200 పైగా తెలుగువారు నేపాల్ లో చిక్కుకున్నట్లు తెలుస్తోందని తెలిపారు. వీరికోసం నిరంతరం భారత విదేశాంగ శాఖ అధికారులతో సంప్రదింపులు జరుగుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఢిల్లీ లోని ఎపి భవన్ అధికారి అర్జా శ్రీకాంత్ తో పరిస్థితులను సమీక్షిస్తున్నారని అన్నారు. నేపాల్ లో చిక్కుకున్న తెలుగు వారిని రక్షించేందుకు మన దేశ విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ ని ప్రత్యేకంగా కోరడం జరిగిందని, వారి సహాయంతో తెలుగు వారిని గుర్తించి వారి వారి స్వస్థలాలకు పంపడానికి తగిన చర్యలు రాష్ట్ర ప్రభుత్వ సాయంతో చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.

## కవి సామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ మనకు ఆదర్శమూర్తులు

**- మాజీ శాసనసభ్యులు మల్లాది విష్ణు**



**విజయవాడ:సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వాస్తవ చిత్రాలను తన అక్షర అస్త్రాలుగా రచనలు చేసిన మహోన్నత వ్యక్తి, మొట్టమొదటి జ్ఞానపీఠ పురస్కార గ్రహీత శ్రీ విశ్వనాథ సత్యనారాయణ నేడు మనకు ఆదర్శమూర్తి అని మాజీ శాసనసభ్యులు సెంట్రల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మల్లాది విష్ణు కొనియాడారు. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ జయంతిని పురస్కరించుకుని బుధవారం గవర్నర్ పేట లెనిన్ సెంటర్ నందు కవి సామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పూలమాల వేసి ఘనముగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠం అవార్డు గ్రహీత అయిన ఆయన 'కవి సామ్రాట్' బిరుదాంకితులనీ, ఆయన రాసిన 'రామాయణ కల్పవృక్షము' అనే రచనకు జ్ఞానపీఠం అవార్డు లభించిందన్నారు. ఆయన కవిత్వం, నవలలు, నాటకాలు, చిన్న కథలు, ప్రసంగాలు వంటి అనేక సాహిత్య ప్రక్రియలలో విస్తృతమైన రచనలు చేశారని చెప్పారు. ఆయన విజయవాడలో ఎస్ఆర్ఆర్ కాలేజీ లో పనిచేశారని ఆయన మన విజయవాడ వాసి అని చెప్పారు. తెలుగు సాహిత్య చరిత్రలో తన స్థానాన్ని పదిలపరచుకొని, పదితరాల వరకు కావలిసిన తెలుగు వ్యాయాన్ని, అభ్యుదయ కవులకు, సంప్రదాయ కవి శ్రేష్ఠులకు ఎంతో స్ఫూర్తిని అందించిన మహనీయుడు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శార్వాణి మూర్తి , చల్లా సుధాకర్ , దమ్మాల చంద్ర శేఖర్ , తాడి శివ, వీరారెడ్డి , మొగ్గల్ల నాగభూషణం ,అలుగోలు కరుణాకర్, పేరూరి ప్రేమ్ కుమార్, నామాల శ్రీనివాసరావు, (పాపయ్య) ఓబిరెడ్డి వెంకట్ రామిరెడ్డి , మీసాల సత్యనారాయణ, వీరవల్లి ఆచారి, రాము, బెవర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## యూరియాపై అసత్య ప్రచారాలు నమ్మొద్దు

**తాసిల్దార్ వై వెంకటేశ్వర్లు**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి):** యూరియాపై పుకార్లు, అసత్య ప్రచారాలను రైతులు నమ్మవద్దని తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ శాఖ అధికారి వై.రజని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలో ఇప్పటివరకు 549.18 క్వింటాళ్ల యూరియా దిగుమతి అయిందన్నారు. అందులో 526.78 క్వింటాళ్ల యూరియా మండల పరిధిలోని రైతులకు అందజేసినట్లు తెలిపారు. ఇంకా మండలంలో 22.4 క్వింటాళ్ల యూరియా లభ్యంగా ఉందని చెప్పారు. మండలానికి మరికొంత యూరియా వస్తుందని, చివరి రైతు వరకు యూరియా సరఫరా చేసే బాధ్యత వ్యవసాయ శాఖ తీసుకున్నట్లు వివరించారు.

## యూరియా సరఫరాపై రైతాంగం ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

**కృష్ణా జిల్లా కలెక్టర్ డికె బాలాజీ.**
**లక్ష్మి పురం పిఎసిఎస్ లో యూరియా పంపిణీని ఆకస్మికంగా తనిఖ చేసిన కలెక్టర్.**





**చల్లపల్లి: అవనిగడ్డ: సెప్టెంబర్ 10(వార్తాప్రభ ప్రతినిధి)** వ్యవసాయ అవసరాలకు రైతాంగానికి యూరియా సక్రమంగా సరఫరా జరిగుతుందని, రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కృష్ణా జిల్లా కలెక్టర్,డి.కె.బాలాజి భరోసా ఇచ్చారు. కృష్ణాజిల్లా అవనిగడ్డనియోజకవర్గంపరిధిలోని,చల్లపల్లి మండలం లక్ష్మిపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో 20టన్నులు , మేకా వారి పాలెం పిఏసిఎస్ లో 20 టన్నులు యూరియా పంపిణీ బుధవారం ఆయా పిఏసిఎస్ల చైర్ పర్సన్ లు యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ (లంక బాబు), గుత్తికొండ వంశీ పర్సన్ లు ,అధికారులు పర్యవేక్షణలో జరిగింది. లక్ష్మీపురం పిఎసిఎస్ ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ యూరియా నిల్వ ,గతంలో యూరియా పంపిణీ చేసిన రికార్డులను తనిఖీ చేసి యూరియా పంపిణి వివరాలను అధికారులను అడిగితెలుసుకున్నారు. అనంతరం రైతులతో కొద్దిసేపు మాట్లాడారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను రైతుల నుంచి తెలుసుకున్న కలెక్టర్ సకాలంలో అవసరమైన యూరియా అందజేయడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ,ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్,విఎఎలు, రెవెన్యూ సిబ్బంది, పిఏసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొనగా చల్లపల్లి ఎస్ఐ పిఎస్వి సుబ్రహ్మణ్యం శాంతిభద్రతలు పర్యవేక్షించారు.

## సచివాలయ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలి

**చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):**పాలన సులభతరం చేసి ప్రజలకు పూర్తి సేవలు సరైన సమయంలో అందించేందుకు కొండపల్లి మునిసిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు పాలనలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. బుధవారం కొండపల్లి మునిసిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది కూడా ప్రభుత్వం లో భాగమేనని, ప్రతి ఒక్కరూ బాధ్యత గా విధులు నిర్వహించాలని అన్నారు. ఒక్కో సచివాలయం పరిధి లో మూడు వార్డులు అనుసంధానమై ఉన్నాయి. ఆయా వార్డుల్లో సమస్యల పై దృష్టి సారించాలని అన్నారు. పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు,పైపుల వెల్డింగ్, వార్డు పరిధిలోని నూతన భవనాల నిర్మాణాల ప్లానింగ్,ఆక్రమిత స్థలాలపై కూడా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని, ఉదయం నుంచి సాయంత్రం వరకు సచివాలయంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది కూడా మునిసిపాలిటీ కార్యకలాపాల్లో పాల్గొనడం ద్వారా పాలన సులభతరంగా ఉంటుందని, మెరుగైన సేవలు అందించగలమని చైర్మన్ చిట్టిబాబు అన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, ఇన్చార్జి కమీషనర్ మౌస్మీ , ఆర్ఐ రామకృష్ణ, మునిసిపాలిటీ సిబ్బంది మరియు మునిసిపాలిటీ పరిధిలోని సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కూనవ రాజు పర్వలో వ్యవసాయ డ్రోన్ ప్రారంభం -రైతులకు కొత్త దిశ



**రెడ్డిగూడెం సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రెడ్డిగూడెం మండలం కూనవు రాజుపర్వలో శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కృషి ఫలితంగా సేంద్రియ వ్యవసాయ డ్రోన్ రైతుల చేతికి చేరింది. ఈ డ్రోన్ ద్వారా బెల్లం చాపల ద్రావణం పిచికారీ చేశారు వరి పంటకు గ్రోత్ ప్రమోటర్ లాగా ఉపయోగపడనుందిఈ కార్యక్రమంలో ముప్పిడి నాగేశ్వర రెడ్డి వేణుగోపాల్ రెడ్డి సుబ్బారెడ్డి వెంకటేశ్వరరావు చందా ఎమ్మార్వో, ఏవో, సేంద్రియ వ్యవసాయ సిబ్బంది కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముప్పిడి నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ "రైతులకు శ్రమ తగ్గించడంలో, పంట దిగుబడిని పెంచడంలో ఈ డ్రోన్ కీలక పాత్ర పోషిస్తుంది. రైతు భవిష్యత్తు కోసం నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ యాంత్రికరణ కార్యక్రమం అభినందనీయమైనది. ముఖ్యంగా మా శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కూనవు రాజుపర్వ రైతులకు ఈ డ్రోన్ అందేలా కృషి చేసిన తీరు ప్రశంసనీయమైంది" అని అన్నారు. రైతుల శ్రమ ఆదా %-% సమయ పొదుపు %-%ఖర్చు తక్కువ... అధిక ఫలితాల దిశగా ఈ డ్రోన్ ఒక వ్యవసాయ విప్లవానికి నాందిగా నిలవనుంది అని అన్నారు.

## అధిక యూరియా వాడకంపై అవగాహన



**చేజర్ల సెప్టెంబరు 10 (వార్తాప్రభ)** వరిలో అధికంగా యూరియా వాడటం వల్ల కలిగే నష్టాలను అనర్థాలను రైతులకు మండల వ్యవసాయ అధికారి బి.జ్యోష్ణ వివరించారు. మండలంలోని యనమదల కోటి తీర్థం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఏవో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ వరిలో అధిక యూరియా వాడకం వలన నేల లోని ఆమ్లత్వం పెరిగి నేలలోని పోషక లభ్యత తగ్గుతుందని అన్నారు. అధిక యూరియా వాడటం వలన పంట ఏపుగా పెరిగి ఎక్కువగా చేయడం ఆశించడం జరుగుతుందని. దీని కారణంగా రైతులు ఎక్కువగా పురుగుమందులు వాడకం కారణంగా సాగు సాగుబడి ఖర్చులు పెరిగి పోతాయాన్నారు. సేంద్రీయ పద్ధతిలో సాగు చేయడం వలన నేలలోని సేంద్రియ కార్బన్ పెరిగి నేల సారవంతం అవుతుందని ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు. అనంతరం అధిక యూరియా వాడటం వలన కలిగే నష్టాలు ర్యాలీ ద్వారా తెలియజేశారు. కార్యక్రమంలో ఎఇవో సుజాత, హాసన్, రూప మరియు రైతులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల దీర్ఘకాల సమస్యలు పరిష్కరించాలి

**సీఈ కు తెలుగునాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘం వినతి పత్రం**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):**డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల దీర్ఘకాల సమస్యలు పరిష్కారం కోరుతూ తెలుగునాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘం(కె -215) తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం(బి) -1245) ఆధ్వర్యంలో చీఫ్ ఇంజనీర్ కు వినతిపత్రం సమర్పించారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన పరిష్కారం రాకపోవడం విచారకరమని అన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే చేయబోయే కార్యాచరణను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పర్వతనేని సాంబశివరావు, జెన్కో రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి శివ నాగేశ్వరావు, కార్మిక నాయకులు పి.వి సత్యనారాయణ,అధ్యక్షులు స్వతంత్ర కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ జానీ షరీఫ్, ప్రచార కార్యదర్శి జొన్నలగడ్డ రాజేష్ ,క్రాంతి కుమార్ మరియు కాంట్రాక్ట్ కార్మిక సంఘం కార్యవర్గ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

## రైతులు యూరియా పై ఆందోళన వద్దు.- కలెక్టర్ డీకే బాలాజీ.



**మచిలీపట్నం సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం బుధవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లాలో యూరియా లభ్యత పై బుధవారం కలెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో 4,300 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని. రానున్న 48 గంటల్లో 4400 మెట్రిక్ టన్నులు యూరియా జిల్లాకు చేరుకుంటుందని. రైతులు ఆందోళన పడవద్దని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## నేడు ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణ

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అడ్వాన్స్ మెంట్ ఇండెక్స్ (పీఏఐ 1.0), ట్రాన్సిషన్ టు పీఏఐ 2.0పై ఈ నెల 11న ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సునీత శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే ఈ శిక్షణ కార్యక్రమానికి అందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

## నానిన గోడ కూలి బిక్కనూరులో ఒకరు దుర్మరణం

**కామారెడ్డి,సెప్టెంబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):**కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం కేంద్రంలో బుధవారం బలంగా వేస్తున్న గాలికి ఇటీవల కురిసిన వర్షాలకు నానిన గోడ కూలి ధూదాని జాంగిర్ వయసు 36 అనే వ్యక్తి మృతి చెందాడు. తన ఇంటి తో పాటు మరో ఇల్లు గత వర్షంలో కూలిపోగా మిగిలిన గోడపక్క నుంచి కుటుంబ సభ్యులందరూ రాకపోకలు సాగించేవారు, జాగీర్ సింగ్ గోడపక్క నుంచి వెళ్తుండగా గాలికి గోడకూలి అతనిపై పడింది. కుటుంబ సభ్యులతన్ని కామారెడ్డి జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికి అతను మృతి చెందినట్లుగా వైద్యులు ధృవీకరించారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి

**కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులకు కాంగ్రెస్ నాయకుల ఫోటోలు**
**బి.ఆర్.ఎస్.నాయకులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో స్థానికుల ర్యాలీ, ధర్నా**





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 10 (వార్తాప్రభ) :**శేరిలింగం పల్లి నియోజకవర్గం లోని పాపిరెడ్డి కాలనీ అండర్ పాస్ బిడ్జిలో నిలిచిపోయిన మురికి నీటిని తొలగించాలని నిరసిస్తూ బుధవారం బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు యువకులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు, అనంతరం తారా నగర్ లోని తుల్జా భవాని ఆలయంలో రవి యాదవ్ మహిళలు పురుషులతో కలిసి పూజలు నిర్వహించారు,శేరిలింగం పల్లి నియోజకవర్గంలో సమస్యలు ఉండకుండా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన తుల్జా భవాని అమ్మవారికి మొక్కుకున్నారు,అక్కడినుండి శేరిలింగంపల్లి రైల్వే బ్రిడ్జి వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు,అక్కడి నుండి పాపి రెడ్డి కాలనీ అండర్పాస్ రైల్వే బ్రిడ్జి వరకు పాదయాత్ర తో వచ్చి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి,స్థానిక ఎమ్మెల్యే,కార్పొరేటర్ పనితీరు బాగాలేదని, అండర్పాస్ రైల్వే బ్రిడ్జి సమస్య పూర్తి పరిష్కారం కావాలని కోరారు.మున్సిపాలిటీ వాళ్లు పాటించుకోవట్లేరు, ప్రభుత్వం పాటించుకోవట్లే,మరి మా బతుకులకి విలువ లేదా అని ఆవేదన పడ్డారు పాపిరెడ్డి ప్రజలు.కెసిఆర్ తెచ్చిన పదేండ్ల పాలనలో చేసిన రోడ్డులో ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసి కాంగ్రెస్ చేసింది అని చెప్పుకొచ్చారు,బి ఆర్ ఎస్ వాళ్లు వచ్చి ఫోటోలు దిగి ఫోతున్నారు అని వారు అన్నారు. మరి ఇపుడు కనులకి కనిపిస్తలేదా అని కార్పొరేటర్,ఎమ్మెల్యే గాంధీని వారు ప్రశ్నిస్తున్నారు.ఈ కార్యక్రమంలో కే.ఎన్.రాములు,స్వామీనాద్,వెంకటరెడ్డి,చారీ,శ్రీకాంత్ యాదవ్,శ్రీశైలం యాదవ్,గడ్డం శ్రీనివాస్,సురేష్ యాదవ్,గడ్డ మహేష్,గంగాధర్ గౌడ్,కొండకల శ్రీనివాస్,నవీన్ గౌడ్,సాయి నందన్ ముదిరాజ్, పవన్, స్వామి,రాజు గౌడ్,వడ్డే శ్రీనివాస్,జంగయ్య,బాలరాజు, శంకర్, మున్నా,రాజు గౌడ్,శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ,రవి,మజీద్,వెంకటేష్, నర్సింహా,రామదేవి, స్వరూప,శశికల,దివ్య,నిరూప, అనిత,రాజేశ్వరి,ఆశ, నాగమణి తదితరులు పాలుగోన్నారు.

# రేషన్ డీలర్ షాపులో విజిలెన్స్ తనిఖీలు

**ఇబ్రహీంపట్నం కొండపల్లిలో రెండు టీములుగా దాడులు చేస్తున్న విజిలెన్స్ అధికారులు**
**దాడుల్లో రేషన్ డీలర్ల వద్దకు ఉన్నట్టు గుర్తించిన అధికారులు**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇబ్రహీంపట్నం, కొండపల్లిలో ప్రభుత్వ చౌక పౌరసరఫరాల దుకాణాల్లో విజిలెన్స్ అధికారులు బుధవారం నాడు ఆకస్మిక దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఎస్పి మహేష్ ఆదేశాలతో రెండు టీములు ఇబ్రహీంపట్నం మరియు కొండపల్లిలో దాడుల్లో పాల్గొన్నారు. ఈ దాడుల్లో ప్రభుత్వ రేషన్ షాపుల్లో నిల్వలో తేడాలు ఉన్నట్లు గుర్తించారు. బుధవారం చీకటి పడిన తర్వాత కూడా దాడులు కొనసాగిస్తున్నారు. దర్యాప్తు మొత్తం పూర్తి అయిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని ఈ సందర్భంగా విజినెస్ అధికారులు తెలిపారు.

# రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ కి ఘన నివాళి



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 10 (వార్తాప్రభ):** చిట్యాల చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఓల్డ్ హఫీజ్ పేట్ లోని రజక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాయుధ పోరాటంలో భూమి కోసం చేసిన పోరాట ఉద్యమకారిణి,నేటి తరం యువతకు పోరాట పటిమకు దిక్సూచి చూపించిన వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు సాగర్,బిక్షపతి,శంకర్,రాజకుమార్,శివ కుమార్,దేవేందర్, నరసింహ, మల్లేష్,వెంకటేష్,శివ కృష్ణ,ఏం.రాజకుమార్,అనిల్ కుమార్,జనార్ధన్,సాయి కుమార్,విజయ్,భారత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాట వేయండి..

***విద్య ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి..***
***హాస్టల్ పరిసరాలు పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండాలి..***
***జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా.***



**ఏ.కొండూరు,,సెప్టెంబర్ 10 (వార్తాప్రభ):** సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు సంక్షేమ అధికారులు తల్లిదండ్రులతో సమానమని మెరుగైన విద్య బోదన అందించడంతో పాటు ఆరోగ్యం క్రమశిక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా అన్నారు. ఏ. కొండూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని (కేజీబీవీ) బుధవారం జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహలలో వందలాది మంది పేద విద్యార్థుల భవిష్యత్ సంక్షేమ అధికారులపై ఆదారిపడి ఉంటుందన్నారు. అధికారులు అత్యంత భాధ్యతతో విద్య ఆరోగ్యం క్రమశిక్షణ వంటి విషయాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా వసతి గృహ నిర్వహణలో పచ్చదనం, పరిశుభ్రత, పారిశుద్యానికి అత్యంత ప్రాదాన్యతనిచ్చి నిర్వహించినప్పుడు విద్యార్థులలో మానసిక ఉల్లాసం పెరిగి ఆరోగ్యంతో పాటు మెరుగైన విద్యను అభ్యసించేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు వసతి గృహాలలో కిచెన్ షెడ్ల నిర్వహణను నిశితంగా పరిశీలించాలని ప్రతి వసతి గృహంలోను ఎటిఎం కిచెన్ గార్డెన్‌ను నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఇందుకు మెడికల్ అధికారులు తప్పనిసరిగా హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు తాగునీటిని సరఫరా చేసే ఆర్వో ప్లాంట్‌లు, ఓవర్ హెడ్ ట్యాంకు లను ఎప్పటికప్పుడు శుభ్రపరచి ట్యాంకులపై మూతలు ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్ మరమత్తులకు సంబంధించి తగు ప్రతిపాదనలు సమర్పిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు గ్రీన్ పాస్‌పోర్టు ద్వారా మొక్కలు నాటి సంరక్షించే భాధ్యతను అప్పగించాలన్నారు. విద్యార్థులను కనబిడ్డలవలే భావించి వసతి గృహ సంక్షేమ అధికారి ప్రతి రోజు తప్పక విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని పిల్లల పట్ల మక్కువతో ప్రేమను పంచుతూ క్రమశిక్షణను నేర్పించాలన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు, చెడు అలావాట్ల దరికి చేరకుండా అప్రమత్తతతో నిరంతరం ప్రర్యవేక్షించాలన్నారు. ఇకపై వసతి గృహాలను ఆకస్మిక తనిఖిలు నిర్వహిస్తామని.. ఆలసత్వం వహిస్తే సహించబోనని... నిర్వహణలో లోపాలను గుర్తిస్తే చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం విద్యార్థినుల హాజరు రికార్డులు, తరగతి గదుల బోధన పరిస్థితులు, వసతి గృహం, వంటశాల, ఆహార నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతోఇటుక దందా

- పట్టించుకోని రెవెన్యూ మైనింగ్ అధికారులు
- లబో దిబో అంటున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు
- ఒక ట్రిప్పు ట్రాక్టర్ ఇటుక కు రూ.19000 పైచిలుకే
- ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరుతున్న ఇందిరమ్మ ఇండ్ల బాధితులు





**తొర్రూర్ సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ)** తొర్రూర్ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా ఇటుక దందా కొనసాగిస్తున్న ఇటు రెవిన్య అధికారులు గానీ అటు మైనింగ్ అధికారులు కానీ పట్టించుకోకపోవడంతో, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నెత్తి నోరు కొట్టుకుంటున్నారు. ఒక ట్రాక్టర్ ఇటుక కావాలంటే 19వేల పైచిలుకు అమ్మకాలు జరుగుతుంటే అధికారులు చోద్యం చూడడం చర్చనీ అంశంగా మారింది. దీనంతటికి అధికారుల అండదండలే కారణమా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తొర్రూర్ మండల పరిధిలో అక్రమంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న భట్టి నిర్వాహకులు అధికారులకు మామూలు ఇవ్వడమే దీనికి కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి, కానీ స్థానిక ప్రజలు మాత్రం ఇది నిజమే అంటున్నారు. దీని మూలంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులకు మాత్రం "మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు" చందంగా మారింది. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒక బృహత్తరమైన కార్యక్రమంగా చేపడుతుంటే, మరోవైపు అధికారులు ఇందిరమ్మ ఆకాంక్షకు చిల్లులు పడే విధంగా వ్యవహరించడం హాస్యాస్పదంగా మారింది. ప్రభుత్వ పథకాలను బాధ్యతగా ముందుకు నడపాల్సిన మండల అధికారులే ధరల నియంత్రణపై మౌనం వహించడం ప్రశ్నార్థకంగా మారింది. కానీ అధికారుల తీరు మాత్రం కంచ చేను మేస్తే కాపు ఎవరన్న చందంగా ఉండడం మూలంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టేవాళ్లు అప్పుల పాలు కావలసిన దుస్థితి కొనసాగుతుంది. కావున జిల్లా కలెక్టర్ ఈ అంశంపై స్పందించి అక్రమ ఇటుక దందా నిర్వహిస్తున్న నిర్వాహకులపై దందాకు కొమ్ముకాస్తున్న అధికారుల పై తగు చర్యలు తీసుకొని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# చెల్లని ఓటు వేసిన ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలి."

**సామాజికవేత్త దొనికెన కుమారస్వామి**



**తొర్రూర్ సెప్టెంబర్10(వార్తా ప్రభ)** మన దేశంలో మంగళవారం నాడు జరిగిన ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొని చెల్లని ఓటు వేసిన 15 మంది ఎంపీల పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దుచేసి అనర్హులుగా ప్రకటించాలని సామాజికవేత్త, సాహితీవేత్త దొనికెన కుమారస్వామి అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతమ నియోజకవర్గాల్లోని ప్రజా సమస్యలపై పార్లమెంటులో విశేషంగా చర్చించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలంటే జాతీయ అంతర్జాతీయ విషయాలపై ఎంపీలకు పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని దొనికెన అన్నారు. అలాంటిది తమ ప్రాధమిక హక్కు అయిన ఓటు వేయడంలో ఎన్నో ఏళ్లుగా అనుభవం ఉన్న ఎంపీలే చెల్లని ఓటు వేయడం రాజ్యాంగ వ్యతిరేకమని క్షమించరాని అంశమని ఆయన దుయ్యబట్టారు.ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నో విధాలుగా ఓటర్లకు ఓటు విలువ తెలుపుతూ ఓటు వేయమని అడిగి ఓటు వేయించుకొని గెలిచి పార్లమెంటులో స్థానం సంపాదించుకున్న ఎంపీలు, తాము మాత్రం చెల్లని ఓటు వేయడం క్షమించరాని అంశమని దీంతో ఆ ఎంపీలు తదుపరి ఎన్నికలలో ఓటు అడిగే నైతిక హక్కును కోల్పోయారని ఆయన పేర్కొన్నారు.సరియైన ఓటు వేసే కనీస అవగాహన లేకుండా చెల్లని ఓటు వేసిన ఆ 15 మంది ఎంపీలు పార్లమెంటులో ఉండడానికి అర్హత కోల్పోయినందున, వారిని గుర్తించి వారి సభ్యత్వాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పేదలకు బ్యాంకులు ఉదారంగా రుణాలివ్వాలి

- రుణాల మంజూరీలో సామాన్యులకు వెసులుబాటు కల్పించాలి
- ఈటల రాజేందర్, ఎంపీ, మల్కాజిగిరి
- క్రెడినోవా ఫిన్ టెక్ సంస్థ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్



**హైదరాబాద్:సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పేదప్రజలకు, చిన్న వ్యాపారులకు బ్యాంకులు ఉదారంగా విరివిగా రుణాలు మంజూరు చేయాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సూచించరు. రుణాల మంజూరీలో సామాన్యులను బ్యాంకులు ఇబ్బంది పెట్టవద్దని అన్నారు. విద్యా, వ్యవసాయ రుణాలతో పాటు చేతి వృత్తుల వారికి, చిన్న వ్యాపారస్తులకు, మహిళలకు ఎక్కువ రుణాలు ఇవ్వడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, అన్ని రంగాల ఉత్పాదకతలో దేశం స్వయంసమృద్ధి సాధిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇదే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. బుధవారం నాడు హైదరాబాద్ లోని అమీర్ పేటలో ఔత్సాహిక వ్యాపారవేత్తలు పిట్టల కిరణ్, బొమ్మ శరత్ గౌడ్ స్థాపించిన క్రెడినోవా ఫిన్ టెక్ సంస్థ కార్యాలయాన్ని ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయాల వల్ల దేశంలో బ్యాంకింగ్ సేవలు విస్తృతమయ్యాయని, గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్యులకు సైతం బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. చేతి వృత్తుల వారికి, స్వయం ఉపాధి చేసుకునేవారికి, చిన్న వ్యాపారులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, ఆయా పథకాల ద్వారా వడ్డీ రాయితీలు కూడా అందిస్తున్నదని వివరించారు. మేకిన్ ఇండియా, మేడిన్ ఇండియా వంటి వాటి కింద ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలకు లక్షల కోట్ల రూపాయల రుణాలు పంపిణీ చేస్తూ దేశీయంగా పారిశ్రామిక ఉత్పాదకతను పెంచడంతో పాటు యువతకు ఉద్యోగావకాశాలకు కల్పిస్తున్నదని చెప్పారు. ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంచి బ్యాంకింగ్ వ్యవస్థను వారికి చేరువ చేయడానికి మోదీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని చెప్పారు. ముఖ్యంగా మహిళలు వ్యాపారాలు చేసుకోడానికి బ్యాంకులు రుణాలు ఇవ్వాలని తెలిపారు.ప్రజలకు రుణాల పంపిణీపై శిక్షణ ఇచ్చి గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడాన్ని క్రెడినోవా ఫిన్ టెక్ సంస్థ లక్ష్యంగా పెట్టుకోవడం సంతోషకరమని ఈటల రాజేందర్ అన్నారు. కొత్తగా వ్యాపారాలు చేసుకునే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా రుణాలు మంజూరు చేయించేందుకు క్రెడినోవా సంస్థ పని చేయాలని సూచించారు. యువతకు ఆర్థిక సాధికారత కల్పించడానికి తోడ్పాలని తెలిపారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల చాకలి ఐలమ్మకు ఘన నివాళి



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 10 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లోగల శివాజీ నగర్ లో చిట్యాల చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. చిట్యాల చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలని,బహుజన వర్గాల స్ఫూర్తి ప్రదాత,మహిళా చైతన్యానికి ప్రతీక అని కొనియాడుతూ.. స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,రవి యాదవ్,గోపాల్ యాదవ్,రాములు,పర్వ రాములు,ప్రతాప్,భీమేష్,హనుమంతు,తెలంగాణ ఈశ్వర రజక సంక్షేమ సంఘం (చందానగర్ శివాజీ నగర్) సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహర్షుల సమ్మేళనం



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి లోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖారి ఆస్థాన మహర్షుల సమ్మేళనానికి వేదికైంది. బుధవారం నాడు గుజరాత్ సూరత్ నుండి వచ్చిన నాగ సాధువు కిషోర్ గిరి షాబుఖారి ఆస్థానాకు విచ్చేశారు. అక్కడ అజ్మీర్ దర్గా పీఠాధిపతులు సయ్యద్ సుల్తాన్ చిస్టీ బాబా మరియు షాబుఖారి ఆస్థాన పీఠాధిపతులు అల్తాఫ్ బాబా ను కలిశారు. వారిని అల్తాఫ్ బాబా ఆత్మీయంగా సన్మానించారు. కాసేపు దైవాంశ విషయాలపై చర్చించారు. సర్వ మానవాళి శ్రేయస్సుకు తమ ప్రార్ధనలు ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

## నాగారం మున్సిపల్ పరిధిలో నూతన షాపులు ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న...

## నాగారం మున్సిపల్‌మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,






**కీసర, నాగారం, సెప్టెంబర్ 10:(వార్తా ప్రభ)** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శిల్ప నగర్ లో బెంగాలీ స్టోర్ మరియు జూలరీ ఐటమ్స్ షాప్, మరియు నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఆర్ ఎల్ నగర్ లో డ్రై క్లీనింగ్ షాప్ ఓపెనింగ్ చేసిన నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి మరియు డిసిపి రాజు, ఏ ఎస్పై నరసింహ, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు, అనంతరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మరియు చిన్న, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బూడిద కాంటాక్ట్ ను నిరసిస్తూ ఇంటింటికి కరపత్రాల పంపిణీ



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):**డాక్టర్ ఎన్టీటిపిఎస్ బూడిద చెరువు నుండి బూడిద రవాణా టెండర్ ప్రవేట్ వ్యక్తులకు కట్టబెట్టడంతో స్థానిక చిన్నాచిత లారీ ట్రాన్స్పోర్ట్ యజమానులు నష్టపోతున్నారని వెంటనే దాన్ని రద్దు చేయాలని నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు ఇబ్రహీంపట్నం ఖాజీ మన్యంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు స్థానిక లారీ డ్రైవర్లు. డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ బూడిద కాలుష్యాన్ని స్థానికులు భరిస్తుంటే, ఆదాయం మాత్రం బయట వ్యక్తులు దోచుకెళున్నారని దీనిని ప్రతి ఒక్కరు అడ్డుకోవాలని కోరారు. దీనిపై జెన్కో యాజమాన్యం త్వరలో నిర్ణయం తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందించిన జనసేన



**కోడూరు,సెప్టెంబర్10 (వార్తా ప్రభ) :**జనసేన క్రియాశీల సభ్యులకు ఆ పార్టీ బీమా సౌకర్యం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఇటీవల విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన పార్టీ క్రియాశీల సభ్యుడు అప్పికట్ల పోతురాజు కుటుంబానికి ఆ పార్టీ రూ.5 లక్షల బీమా పరిహారాన్ని అందజేసింది.బుధవారం కోడూరు మండల పరిధిలోని, జరుగువానిపాలెం గ్రామానికి వెళ్లి జనసేన పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా పరిహారం చెక్కును అందజేశారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది వచ్చినా పార్టీ అండగా ఉంటుందని ఆయన బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీర బాబు,యువ నాయకులు జరుగు పోతురాజు,యర్రంశెట్టి దామోదర్,లక్ష్మణ్ జన సైనికులు పాల్గొన్నారు.

# అధునాతన వైద్యం..అత్యున్నత ప్రమాణాలే లక్ష్యం

**-శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ విశ్రాంత రిజిస్ట్రార్ డాక్టర్ తుమ్ములూరి శిద్ధయ్య**





**విజయవాడ (జి.కొండూరు),సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** మారుతున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వైద్యవిద్యలో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పడమే లక్ష్యంగా డాక్టర్లంతా కృషిచేయాలని శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ విశ్రాంత రిజిస్ట్రార్ డాక్టర్ ఎఐసిటిఇ ఎక్సర్ట్‌మెంబర్, నాక్ పీర్ టీమ్ చైర్మన్ డాక్టర్ తుమ్ములూరి శిద్ధయ్య అన్నారు. విజయవాడ లోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం లోని సెమినార్ హాలులో 'అధునాతన టెక్నాలజీ–వైద్య విద్యలో అన్వయించటం – జాతీయ విద్యావిధానం–2020'పై బుధవారం ఆన్‌లైన్ సమావేశం జరిగింది.రాష్ట్రంలోని అన్ని మెడికల్ కళాశాల ప్రిన్సిపాళ్లు, ఇతర కళాశాల నిర్వహణ మండలి ప్రతినిధులు పాల్గన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్‌లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తూములూరి సిద్ధయ్య మాట్లాడారు. కత్రిమమేథ, ఎఐ టూల్స్ వంటివి ఉపయోగించు కుని సులభంగా వైద్య సేవలు అందించే సృజనాత్మక టెక్నాలజీ నేడు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రొఫెసర్లు, డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది వైద్య సేవలను గతంతో పోలిస్తే ఇప్పుడు అత్యంత సులభంగా అందించే టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.గతంతో పోలిస్తే నేడున్న టెక్నాలజీ ప్రభావంతో వైద్య విద్యలో సరికొత్త పద్ధతులు, చికిత్సలు, పాటించాల్సిన విషయాలపై అవగాహన పెంపొదటానికి విపరీతమైన వైద్య విజ్ఞాన సంపద కూడా అందుబాటులో ఉందని వివరించారు. అందువల్ల ఆయా టెక్నాలజీ, వైద్య పద్ధతులను ప్రతిఒక్కరూ అందిపుచ్చుకోవటం ద్వారా రోగులకు మెరుగైన, నాణ్యమైన, వేగవంతమైన చికిత్సలు చేయటానికి అవకాశం ఉందన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వైద్య కళాశాలల్లో ల్యాబులు, ఆపరేషన్ థియేటర్లు, ఇతర మౌళిక వసతులు పెంచుకోవటం ద్వారా రోగులకు మంచి సాంత్వన ఇచ్చే అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు.అధునాతన శస్త్ర చికిత్సలు ఎక్కువ మందికి అందుబాటులోకి తీసుకురావడం, ప్రజలకు వైద్యసేవలు చేరువగా తీసుకురావడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా కృషిచేస్తున్నాయన్నారు. జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసి) కూడా ఆ దిశగా కృషిచేస్తోందన్నారు. వైద్య కళాశాలల్లో మౌలిక వసతుల పెంపునకు ప్రాధాన్యం ఇస్తూ అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మెడికల్ కాలేజీల్లో వైద్య విద్యాకోర్సులకు తరగతులతోపాటుగా అనుబంధ ఆసుపత్రిలో రోగులకు పూర్తిస్థాయి వైద్యసేవలు అందేలా చూడాల్సివుందన్నారు. వైద్యవిద్య పూర్తి చేసుకుని కళాశాల నుంచి బయటకు వచ్చే సమయానికి పూర్తి నైపుణ్యంతో వైద్య విద్యార్థి ఉండేలా చూడటమే అందరి లక్ష్యంగా ఉండాలని సూచించారు. రోగులతో వైద్యుడు వ్యవహరించాల్సిన తీరుతో పాటు నైతికతను ఒక అంశంగా వైద్యవిద్యలో చేర్చారని గుర్తుచేశారు. వైద్యవిద్య పూర్తి చేసుకుని బయటకు వచ్చే విద్యార్థి మంచి వైద్యుడిగా సేవలందించేలా ఇది ఉపకరిస్తుందని వివరించారు. వైద్య వత్తిని కొనసాగించినంత కాలం ఇవి తోడుగా ఉండేలా ఎన్ఇసి–2020 ప్రతిపాదనలు ఉన్నాయని వివరించారు.

**ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు కాపాడుకోవాలి - డాక్టర్ పి.చంద్రశేఖర్**

దేశంలోని అత్యుత్తమ వైద్య కళాశాలలకు నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకులు ఇస్తుందని వాటిని కాపాడుకోవాలని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ అన్నారు. యూనివర్శిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ హాలులో 'ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు.దేశవ్యాప్తంగా ర్యాంకింగ్‌లు ఇస్తారనీ, మెడికల్ కాలేజీలు మంచి ర్యాంకింగ్ వచ్చేలా కృషిచేయాలని కోరారు.వైద్యవిద్యలో నాణ్యత పెంపుపై దృష్టి సారించామన్నారు. జాతీయ విద్యావిధానం–2020 ప్రకారం కేవలం థియరీ పరీక్షలతో ఎంబీబీఎస్ ఉత్తీర్ణత సాధించడం కాదనీ, మెడికల్ ప్రాక్టీస్‌లోని అనేక అంశాల్లో విద్యార్థులు సామర్థ్యం పెంచుకోవడం చాలా కీలకమన్నారు. వైద్య విద్యార్థులు పాఠ్యాంశాలు నేర్చుకోవడానికే పరిమితం కాకుండా ప్రయోగాత్మక(ప్రాక్టికల్) విజ్ఞానం పెంపునకు కూడా కృషిచేస్తున్నామన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ ప్రీక్లినికల్ ట్రైనింగ్‌ను క్లినికల్ ట్రైనింగ్‌లో భాగం చేశారన్నారు.వైద్య కళాశాల ల్లో స్కిల్ ల్యాబ్‌లను తప్పనిసరి చేశామని, వీటిలో నైపుణ్యాలు పెంచుకునేందుకు విద్యార్థు లకు అవకాశాలుంటాయని వివరించారు.రిజిస్ట్రార్ వి.రాధికారెడ్డి మాట్లాడుతూ యూనివర్శిటీ గైడ్‌లెన్స్‌కు అనుగుణంగా మెడికల్ కళాశాలల యాజమాన్యాలు అనుసరించాలని కోరారు.అనంతరం తుమ్ములూరి శిద్ధయ్యను ఘనంగా యూనివర్శిటీ తరపున సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్ సూర్యప్రభ, పబ్లికేషన్స్ డైరెక్టర్ డాక్టర్ సుధ, రీసెర్చ్ విభాగం కమిటీ సభ్యులు డాక్టర్ తుమ్మల కార్తీక్ తదితరులు పాల్గన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**● ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన రజక సంఘ పెద్దలు, కూటమి నాయకులు..**



**గుడివాడ,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** స్థానిక లీలామహల్ రోడ్డు లోని రజక అభ్యుదయ సంఘం కార్యాలయంలో పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాలను బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, అభ్యుదయ సంఘ అధ్యక్షుడు కోడూరు ప్రభు, పలువురు కూటమి నాయకులు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేద వర్గాల కష్టాలపై ఐలమ్మ చేసిన పోరాటాలను నాయకులు స్మరించుకున్నారు. పెత్తందారి, భూ వ్యవస్థలకు వ్యతిరేకంగా ఉమ్మడి రాష్ట్రంలో ఐలమ్మ చేసిన పోరాటాల ఫలితంగానే అనేక భూ సంస్కరణలు, తాడిత పీడిత వర్గాలకు భూ పంపిణీ కార్యక్రమాలు జరిగాయని కూటమి నాయకులు పేర్కొన్నారు. పేద వర్గాల అభ్యున్నతి కోసం ఐలమ్మ లాంటి మహనీ యులు చేసిన పోరాటాలను మనందరం ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు పండ్రాజు సాంబయ్య, ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడి నాగరాజు, ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు రామిదేని వేణు, బీసీ సంఘాల నాయకులు దేవేంద్రుడు, రెడ్డి షణ్ముఖ, శ్రీనివాస్, టిడిపి నాయకులు గద్దం ప్రకాష్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**జి.కొండూరు,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** స్థానిక మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం సెప్టెంబర్ 12 వ తేదీ శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ తెలిపారు.ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు,అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

## ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించిన రమణారావు




**అమలాపురం,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడికి అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను అమలాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు గుడ్ సీడ్ ఫౌండేషన్, మిరాకిల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సమకూర్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లికి చెందిన సలాది వెంకటేశ్వరరావుకి ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అవసరం ఏర్పడింది.ఆర్థిక స్థోమత అంతంతమాత్రంగా ఉన్న వెంకటేశ్వరరావు సమస్యను పలు వురు రమణారావు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన రమణారావు అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ టీమ్ సభ్యుల ద్వారా వెంకటేశ్వరరావు కి అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను అతని కుమారుడు వీరన్నబాబుకు అందజేశారు. ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను సమకూర్చిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావుకు ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంటా లక్ష్మీప్రసాద్, ముత్తాబత్తుల గణేష్,పరమట రాజేష్ , మణికంత,విప్పర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పి.4 లో ప్రవాసాంధ్రులు భాగస్వామ్యులు కావాలి : ఎమ్మెల్యే రాము

**● దుబాయ్ పర్యటనలో ప్రవాసాంధులతో సమావేశమైన ఎమ్మెల్యే.. సమావేశంలో పి.4 ఆవశ్యకతను వివరించిన ఎమ్మెల్యే రాము.. సానుకూలంగా స్పందించిన ప్రవాసాంధ్రులు..**

**గుడివాడ,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** అట్టడుగునున్న కుటుంబాలు, వ్యక్తులు, గ్రామాల అభివృద్ధికై తోడ్పడాలనే ఆశయంతో తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన పి–4 కార్యక్రమానికి ప్రవాసాంధ్రులు చేయూతనివ్వాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజ్ఞప్తి చేశారు. దుబాయ్ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే రాము అక్కడ ప్రవాసాంధ్రులతో సమావేశం అయ్యారు. దుబాయిలో వివిధ రంగాల్లో స్థిరపడిన గుడివాడ మరియు కృష్ణా జిల్లాకు చెందిన వారితో కరామ నగరంలో ప్రత్యేకంగా సమావేశమైన ఎమ్మెల్యే రాము వారికి పి.4 ఆవశ్యకతను తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. రాష్ట్రంలో దిగువన ఉన్న 20 శాతం ప్రజలను పైకి తీసుకురావాలనే గొప్ప సంకల్పంతో విజనరి సీఎం చంద్రబాబు పి.4 ను ప్రవేశపెట్టారన్నారు. పి.4 ను సక్సెస్ ఫుల్ మోడల్ గా గుడివాడను ఆదర్శంగా నిలిపేందుకు అందరి భాగస్వామ్యంతో కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆర్థికంగా బలంగా ఉన్న రాష్ట్ర ప్రజలు ప్రపంచంలో ఏ దేశంలో ఉన్న మూలాలను మర్చిపోకుండా తమ ప్రాంతాల అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలన్నారు. ముఖ్యంగా గుడివాడ నియోజకవర్గంలో అధికార వర్గాల సమన్వయంతో, నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో భాగస్వామ్యులు కావాలని సమావేశంలో పాల్గొన్న ప్రవాసాంధ్రులను ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ముందుగా



సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రామును ప్రవాసాంధ్రులు సత్కరించారు. ఈ సమావేశంలో దుబాయ్ లో స్థిరపడిన ప్రవాసాంధ్రులు డాక్టర్ గుత్తా రవి,తుంగా ప్రసాద్, పునుకోలు సతీష్, సాహుల్ ఫని సూర్యదేవర, ఎన్ఆర్ఐ టిడిపి యుఎఇ అధ్యక్షుడు మోతుకూరి విశ్వేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి వాసు పోడిపిరెడ్డి, మురాలి, ముక్కు తులసి, కేసరి త్రిమూర్తులు, గల్ఫ్ జనసేనా సభ్యులు మరియు ఎన్ఆర్ఐ టిడిపి యుఎఇ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శ్రీ లక్ష్మీ గణపతి హెూమ పూజలు



**గుడివాడ,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** పట్టణం మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన మండపంలో సంకటహర చతుర్థి పర్వదిన వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా నిర్వహించిన లక్ష్మీ గణపతి హెూమ పూజల్లో ఈ రోజు 92 మంది ఉభయ దాతలు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చక స్వాములు గోపాల శాస్త్రి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ముగిసిన తరువాత హెూమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. లోక కళ్యాణార్థమే దేవస్థానంలో సంకటహార చవితి రోజున శ్రీ లక్ష్మీ గణపతి హెూమ పూజలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన పాలకవర్గ కమిటీ చైర్మన్ సాయన రాజేష్ తెలియజేశారు. హెూమ పూజల్లో ఈ.వో. యార్లగడ్డ వాసు, ధర్మకర్తల మండలి సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, విక్కుర్తి పోతురాజు, శారద, కనకదుర్గ భవాని, ఉద్యోగులు పి.వి.మురళి, సిబ్బంది నారాయణ, పెద్ద సంఖ్యలో భక్తులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ నేపథ్యంలో కుట్రపూరితంగా వైసిపి నేతల రైతుపోరు యాత్ర



**గుడివాడ,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** రైతాంగ అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని కూటమి నాయకులు అన్నారు. బుధవారం స్థానిక ఏలూరు రోడ్‌లోని టిడిపి కార్యాలయంలో కూటమి పార్టీల నాయకుల ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ, గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవికుమార్, గుడివాడ, నందివాడ టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, దానేటి సన్యాసిరావు ఇతర నాయకులు మాట్లాడుతూ రైతులు లేకుండా ఖాళీగా ఉన్న వైకాపా నేతలే పోరు బాటంటూ డ్రామాలాడుతున్నారని ఎద్దేవా చేశారు. గుడివాడలో రైతుల అవసరాలకు అనుగుణంగా 2,946 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశామన్నారు. ఇదే సమయంలో గత వైకాపా పాలన కంటే 500 మెట్రిక్ టన్నుల అధికంగా పంపిణీ జరిగిందన్నారు. గత పాలనలో రైతులు దుస్థితి వర్ణనాతీతం. ఇదే సమయంలో గత ఏడాది వరదల్లో నిండా మునిగిన రైతాంగాన్ని ఒక్క వైసీపీ నాయకుడైన పరామర్శించాడా ? ఉనికి కోల్పోతున్నామన్న భయంతో ఇప్పుడు రాజకీయ కుట్రలకు తెరలేపారన్నారు. యూరియా సరఫరా నిరంతర ప్రక్రియ.. రైతులకు అవసరమైనంత యూరియా సరఫరా అవుతుందన్నారు. భవిష్యత్తు అవసరాలకు దొరకదేమో అన్న అపోహతో కొందరు రైతులు అవసరానికి మించి యూరియా నిల్వ చేసుకుంటున్నారు. రానున్న రోజుల్లో రైతులకు సరిపడా యూరియా సరఫరా చేస్తాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ అత్యంత శోభాయమానంగా జరుగుతున్న తరుణంలో కుట్రపూరితంగానే వైసిపి నేతలు రైతు పోరుయాత్ర పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. యూరియా సరఫరాపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఎమ్మెల్యే రాము ముందస్తు కృషి ఫలితమే గత నెలలో వరదలు వచ్చిన... పంటలు ముంపు బారిన పడలేదు.. సాగు సక్రమంగా జరుగుతుంది. రైతుల ప్రయోజనాలే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నాయకులు ఉద్ఘాటించారు. పిఏసిఎస్ అధ్యక్షులు, కూటమి నాయకులు చెకూరు జగన్ మోహనరావు, వల్లభనేని రంగబాబు, వల్లూరుపల్లి వెంకటేశ్వరరావు, పోలవరపు వెంకటరావు, పెన్నేరు రమేష్ బాబు, వడ్లమూడి యుగంధర్, కొల్లారెడ్డి బాబి, కొలకలేటి భవాని ప్రసాద్, వెనిగళ్ళ నాగేశ్వరరావు, అట్లూరి ప్రసాద్, టిడిపి నాయకులు మజ్జాడ నాగరాజు, శివప్రసాద్, పండ్రాజు సాంబయ్య, అడపా బాబీ, పొలిమెట్ల ప్రసాద్, శివప్రసాద్ తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

## చిన్నారుల మధ్య ఘనంగా "కవి సామ్రాట్" విశ్వనాథ సత్యనారాయణ జయంతోత్సవం



**పోడూరు,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** జ్ఞానపీఠ పురస్కారం అందుకున్న తొలి ఆంధ్రుడు కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ జయంతిని పోడూరు మండలం చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్.యం కొల్లాబత్తుల సూర్య కుమార్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. విశ్వనాథ సత్యనారాయణ చిత్రపటానికి సూర్య కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతకాలం ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా పనిచేసిన కవి, శతాధిక గ్రంథ రచయిత, తన రచనల్లో సనాతన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబింప చేసిన మహెూన్నతుడు విశ్వనాథ సత్యనారాయణ అని అన్నారు. 'రామాయణ కల్ప వృక్షం' అనే కావ్యానికి గాను 'జ్ఞానపీఠ పురస్కారాన్ని పొందిన తొలి ఆంధ్రుడు విశ్వనాథ సత్యనారాయణ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మట్టా నాగరాజు, యస్ యం సి సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు పూర్తిగా అందుబాటులో యూరియా - వ్యవసాయాధికారిణి అనంతలక్ష్మీ



**గుడివాడ,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** గుడివాడ మండలంలో రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందుబాటులోకి వస్తుందని.. రైతులు ఈ విషయంలో ఏటువంటి సందేహాలు లేకుండ వ్యవస్యాయం చేసుకోవచ్చని మండల వ్యవసాయాధికారిణి అనంతలక్ష్మీ అన్నారు. బుధవారం గుడివాడ రూరల్ మండలంలోని చిరిచింతలలో రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లా డుతూ బొమ్ములూరు, రామనపూడి, శేరిదింటకుర్రు, మల్లాయిపాలెం, బిళ్ళపాడు, లింగవరం, వలివర్తిపాడు, కల్వపూడి అగ్రహారంలోని పిఏసిఎస్‌ల ద్వార 120 మెట్రిక్ టన్నుల యూరియా నేడు పంపిణి జరుగుతోందన్నారు. ఇప్పటి వరకు 696 మెట్రిక్ టన్నులు పంపిణి చేసినట్లు తెలిపారు. మన గ్రోమర్ సెంటర్ ద్వారా కూడ ప్రత్యేకంగా 53 మెట్రిక్ టన్నులు గుడివాడ మండలంలోని గ్రామాలకు పంపిణి చేయడం జరిగిందని, యూరియా ఎప్పుడు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అనంతలక్ష్మీ పేర్కొన్నారు.

# మెగా ఉచిత వైద్యా శిబిరం

**-1489 మందికి వైద్య సేవలు అందించిన జయప్రద పౌండేషన్**





**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** "ఆరోగ్యమే మహాభాగ్యం " ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగాఉండాలి ,సమాజ మంతా ఆనందంగా జీవించాలి, అనే విశాయాల హృదయంతో, ఉన్నత ఆశయంతో, విలువలతో కూడిన వైద్య సేవలు అందిస్తున్న జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా పెనుగంచిప్రోలు గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో పెద్ద ఎత్తున మొత్తం 1489 మంది వైద్య సేవలు పొందారు. వీరిలో జనరల్ వైద్య సేవలు మరియు ఆర్థోపెటిక్ సేవలు పొందినవారు మొత్తం 595 మంది, కంటి వైద్య సేవలు పొందిన వారు 894 మంది, వారిలో కళ్ళజోడులు అవసరమైన వారు 501 మందికి, వీరికి త్వరలో జయప్రద ఫౌండేషన్ వారిచే కళ్ళజోడు అందజేయబడునని నిర్వాహకులు తెలిపారు.అలాగే కంటి చూపు లోపం ఉండి శుక్లములు ఉన్నవారు 235 మందికి పొరలు ఉన్నవారు 36 మందికి త్వరలో శంకర్ నేత్ర చికిత్సలయం విజయవాడ వారి వద్ద ఆపరేషన్లు చేయబడునని నిర్వాహకులు తెలిపారు. రక్త పరీక్షలు, షుగర్ పరీక్షలు మొత్తం 1489 మందికి వైద్యా సేవల ను జయప్రద పౌండేషన్ వారు అందజేశారు. వీరిలో అవసరమైన వారందరికీ ఉచితంగా మందులు అందజేయబడినవని. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, మాజీ ఎంపిపి వేగినేటి, గోపాల కృష్ణ మూర్తి, మాజి జెడ్ పిటిసి, గజ్జి. కృష్ణ మూర్తి, సోసైటీ అధ్యక్షులు కర్ల. వెంకటనారాయణ, చుంచు. రమేష్ బాబు, మాదినేని. వెంకట్రావు,మాజీ సర్పంచ్ జిల్లేపల్లి. సుదీర్ బాబు, నల్లపు నేని, కొండ, కొత్తపల్లి. సతీష్ కుమార్, కర్ల. కోటేశ్వరి, ప్రెస్ క్లబ్ కన్వీనర్ బోళ్ల. రవికుమార్,కర్ల నాగేశ్వర రావు, కొలిపాక బ్రాహ్మం, నాగేశ్వర రావు,కాకాని. బ్రాహ్మం, శేష గిరి రావు, కంభం. చిరాంజీవి, కాంచపోగు. రవి,పెనుగొండ గోపాల రావు, దొడ్ల. వెంకటేశ్వర రావు, చింతల. పాండవులు తదితరులు పాల్గొన్నారు.గత రెండు రోజులుగా గ్రామంలోని ఏఎన్ఎంలు ,ఆశ వర్కర్లు, వివోఏలు, వివిధ హెూదాల్లో ఉన్న నాయకులందరూ పాల్గొని ఈ శిబిరమునకు సహాయ సహకారాలు అందించారు. వారందరికీ ప్రత్యేకంగా జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ధన్యవాదాలు తెలిపారు.



డిఎస్పీగా ప్రమోషన్ పొందిన కొమ్మను బోయిన వెంకటేశ్వర్లు యాదవ్ ను ఈరోజు విజయవాడ లో మర్యాదపూర్వకంగా కలసి సత్కరిస్తున్న యాదవ నాయకులు బాలాజీ యాదవ్ తదితరులు...
–విజయవాడ,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :

## 12న నరేగా సామాజిక తనిఖీ ఎంపీడీవో చిన్న రాట్నాలు



**విస్సన్నపేట,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేసిన పనులకు సంబంధించి 12వ తేదీన సామాజిక తనిఖీ జరగనున్నదని ఎంపీడీవో చిన్న రాట్నాలు తెలియజేశారు. మండలంలోని 12 గ్రామాలకు సంబంధించి ఆగస్టు 26వ తేదీ నుండి సెప్టెంబర్ 10వ తేదీ వరకు 18వ విడత సామాజిక తనిఖీ జరిగిందన్నారు. ఈ సామాజిక తనిఖీలలో గ్రామ గ్రామాన గుర్తించిన అంశాలపై ప్రజాప్రతినిధులతో 12వ తేదీన ఉదయం 9 గంటల నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నరేగా ఎస్ ఎస్ పి పంచాయతీరాజ్ పరిధిలో జరిగిన పనులపై ప్రజావేదిక ఏర్పాటు చేయడం జరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఉపాధి వేతనదారులు మరియు ఉపాధి హామీ మెట్లు హాజరవుతారన్నారు.

# లీ ఫార్మా లిమిటెడ్ అధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

● విద్యార్థులు ఆరోగ్యం పై దృష్టి పెట్టాలి. ● ఆరోగ్యంగా ఉంటేనే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించవచ్చు.
● నాణ్యమైన ఆహారం తీసుకునేందుకు విద్యార్థులు శ్రద్ధ వహించాలి. ● లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి



**గాజువాక/విశాఖపట్నం,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** విద్యార్థులు నాణ్యమైన ఆహారం తీసుకునేందుకు శ్రద్ధ చూపాలని,మెరుగైన ఫలితాలు సాధించాలంటే ఆరోగ్య నియమాలు తప్పనిసరిగా పాటించాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి పేర్కొన్నారు. జాతీయ పోషణ మాసం 2025 లో భాగంగా, శ్రీ అరబిందో ఐడియల్ హైస్కూల్ విద్యార్థుల ఆరోగ్యం మరియు శ్రేయస్సుపై దృష్టి పెట్టడం జరిగిందని తెలిపారు. సెప్టెంబర్ 10, 2025న, లీ హెల్త్ డొమైన్ మరియు లీ ఫార్మా సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ శిబిరంలో కౌమారదశలో ఉన్న బాలుర, బాలికలకు కేవలం సాధారణ ఆరోగ్య పరీక్షలే కాకుండా, ఆంత్రోపోమెట్రిక్ (శరీర) కొలతల నుండి శారీరక పరీక్షల వరకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అన్నింటికన్నా ముఖ్యంగా, వైద్యులు మరియు పోషకాహార నిపుణులు ప్రతి విద్యార్థితో మాట్లాడటానికి సమయం కేటాయించి, వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో వ్యక్తిగత మార్గదర్శకత్వం అందించారు. ఈ యువతకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించే దిశగా లీ ఫార్మా లిమిటెడ్ ఒక గొప్ప ముందడుగు వేసిందని సంస్థ డైరెక్టర్ ఆళ్ల లీలారాణి అన్నారు. ఈ కార్యక్రమంలో లీ ఫార్మా ప్రతినిధులు, డాక్టర్ రాధిక , క్యాంప్ కోఆర్డినేటర్లు సరోజిని , జయలక్ష్మి , పోషకాహార నిపుణురాలు మాధురి, జి.ఎన్.ఎం భాగ్యలత, అరబిందో స్కూల్ కరస్పాండెంట్ రామారావు, ప్రిన్సిపాల్ సూర్యబాబు మరియు లీ ఫార్మా బృందం పాల్గొన్నారు.

# జె ఎన్ టి యు కె ఫార్మేషన్ డే అవార్డులలో యల్.బి.ఆర్.సి.ఈ అధ్యాపకుల ప్రతిభ



బెస్ట్ కళాశాల అవార్డు అందుకుంటున్న ప్రెసిడెంట్ మరియు ప్రిన్సిపాల్



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న డా.డి.వీరయ్య



అప్రిసియేషన్ అవార్డు అందుకుంటున్న డా.డి.ధనరాజ్

**మైలవరం,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం, యూనివర్సిటీ ఫార్మేషన్ డే సందర్భంగా జె.యన్ .టి.యు.కె వారు నిర్వహించిన నేషనల్ టీచర్స్ డే అవార్డులు 2025 లో లకిరెడ్డి బాలిరెడ్డి కళాశాల అధ్యాపకులకు పి2 (p2) విభాగాల్లో మరియు కళాశాలకు బెస్ట్ కళాశాల జాతీయ స్థాయి ఉత్తమ అవార్డులు వచ్చాయని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు బుధవారం తెలిపారు.కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డా. డి.వీరయ్య కి ఉత్తమ ఉపాధ్యాయునిగా బోధన లో అత్యుత్తుమప్రతిభ అవార్డులు అందుకున్నారని వెల్లడించారు. మెకానికల్ ఇంజనీరింగ్, అసోసియేట్ ప్రొఫెసర్ డా.వి.ధనరాజ్ కి సర్టిఫికెట్ ఆఫ్ అప్రిసియేషన్ ఫర్ టాప్ 2 శాతం ఆఫ్ సైంటిస్ట్ ఇన్ ద స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ అవార్డు అందుకున్నారు. అలాగే లకిరెడ్డి బాలిరెడ్డి కళాశాలకు ఇంజనీరింగ్ అన్ని బ్రాంచ్ లకు టైర్ -1 విభాగంలో నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (NBA) గుర్తింపు కలిగి ఉన్నందున ఉత్తమ కళాశాల అవార్డు ను ఇవ్వటం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జె.యన్ .టి.యు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సి.ఎస్ ఆర్.కె.ప్రసాద్ రిజిస్ట్రార్ , రెక్టార్ , OSD మరియు డైరెక్టర్ ఆఫ్ అకాడెమిక్స్ వారిచే అవార్డుల ప్రధానం చేయటం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు డా.డి.వీరయ్య ని , డా.వి.ధనరాజ్ ని కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి , ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు ,వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి , అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

# రైతు సంఘం నేతలపై అసభ్యకరంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై పిర్యాదు

## -మైలవరం సిఐ కి పిర్యాదు చేసిన రైతు సంఘం నాయకులు



**మైలవరం,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** రైతు సంఘం నాయకులను, సిపిఎం పార్టీ గురించి అసభ్యకరంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శు లు ఎం.వెంకటరెడ్డి, పి.వి.ఆంజనేయులు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మద్దిరెడ్డి మాధవరెడ్డి లు బుధవారం మైలవరం సీఐ దాడి చంద్రశేఖర్ కు ఫిర్యాదు చేశారు.అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ మైలవరం పట్టణంలోని ప్రజా సంఘ కార్యాలయంలో మంగళవారం ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం సమావేశం జరిగిందనీ,ఈ సందర్భంగా రాష్ట్రంలో యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను, సకాలంలో యూరియాను రైతులుకు, అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఒక ప్రకటన విడుదల చేశామన్నారు.దీనికి జి.కొండూరు మండలం కవులూరు పిఎసిఎస్ అధ్యక్షుడు చెరుకూరి గంగాధర్ పేరుతో సోషల్ మీడియాలో కమ్యూనిస్టు పార్టీలు అవినీతి పార్టీలని, సిపిఎం నాయకులు పనీపాటా లేని నిరుద్యోగులని, అవినీతికి చిరునామాగా మారిన ఎర్ర పార్టీ నేతలు అనే వ్యాఖ్యలతో మల్లి వసంత పేరుతో సోషల్ మీడియా గ్రూపుల్లో పోస్టులు ఫార్వర్డ్ చేశారని తెలిపారు. సిపిఎం పార్టీపై సోషల్ మీడియా గ్రూపుల్లో పెట్టిన అసత్య ఆరోపణలను జిల్లా కమిటీ ఖండించిందన్నారు. దీనికి స్పందించిన రైతు సంఘం నాయకులు కవులూరు పిఎసిఎస్ చైర్పర్సన్ చెరుకూరి గంగాధర్, మల్లి వసంత అనువారిపై చర్యలు తీసుకోవాలని మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేశామన్నారు.నిత్యం ప్రజా సమస్యల పై పోరాడుతూ ప్రజలకు అండగా ఉంటున్న వారిపై అసత్య ప్రచారాలు చేయటం తగదని, నిబద్ధత గల పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు. స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ఖండించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన సిపిఎం పార్టీని కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం ఎమ్మెల్యే వసంతకు తెలియకుండా జరుగుతుందా? అని ప్రశ్నించారు. దీనిపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో యూరియా దొరకక రైతుల ఇబ్బందులును ప్రతిరోజు పత్రికల్లో కథనాలు వస్తుంటే కూటమి నాయకులు కళ్ళుండి చూడలేని కబోదుల్లా వ్యవహరిస్తున్నారని విమర్శించారని, సిపిఎం పార్టీపై చేసిన విమర్శలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మైలవరం మండల అధ్యక్ష,కార్యదర్శులు రావుల సుబ్బారావు, వజ్రాల వెంకటరెడ్డి, రైతు సంఘం నాయకులు రావూరి రమేష్ బాబు, సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, చిలుకూరు సుబ్బారెడ్డి, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా చిలకల్లు ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ సత్యవతి ఆధ్వర్యంలో మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు గ్రామంలో సంకల్ప పది రోజులు అవేర్నెస్ కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ సత్యవతి మాట్లాడుతూ బాల్యవివాహాల గురించి మరియు బాల్యవివాహాల చట్టాల గురించి మరియు పెళ్లి వయసు గురించి వివరించడం జరిగింది.డిస్టిక్ కో ఆర్డినేషన్ ఆఫీసర్ లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ మిషన్ వాత్సల్య గురించి చైల్డ్ మ్యారేజ్ గురించి హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి మరియు చట్టాల గురించి మహిళల చట్టాల గురించి వివరించడం జరిగింది. డిసిపిఓ రాజేశ్వరరావు మాట్లాడుతూ పోక్సో చట్టం గురించి గృహ హింస చట్టం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ నుంచి స్వప్న, ఆశ, లాయర్ కిరణ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రజనీ, వెంకట కుమారి, డాక్టర్ నాగరాణి, అంగన్వాడీ కార్యకర్తలు కిషోర్ బాలికలు తల్లులు గర్భవతులు బాలింతలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ముచ్చింతాల, గుమ్మడి దుర్రు గ్రామాలల్లో "పోలం పిలుస్తుంది" కార్యక్రమం....



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లో ముచ్చితల, గుమ్మడిదుర్రు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బి. రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ పంట (క్రాప్ బుకింగ్ ) చేయించుకోవాలని తెలియజేసారు. రైతులు మొదటి దాపగా యూరియా వేసిన తరువాత రైతులు రెండో దపా గా యూరియా బదులు నా నో యూరియా స్ప్రే చేసుకొని వాడాలని సూచించారు. వరి పంటలలో ఎరువుల యాజమాన్యం గురించి, సస్య రక్షణ చర్యలు గురించి తెలియజేసారు.రైతు లు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని రైతులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ, , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

# వైభవోపేతంగా టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ జన్మదినోత్సవం



















**విజయవాడ,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ప్రకాశం జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు, జిల్లా ప్రజాపరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ జన్మదిన వేడుకలు విజయవాడ భవానీపురం హరిత (పున్నమి) బెర్మ్ పార్క్‌లో అభిమానులు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో ప్రజలు, అభిమానులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో పాటు ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ సిబ్బంది, అధికారులు కూడా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ "తన జన్మదిన వేడుకకు విచ్చేసి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ, కార్యక్రమం ఏర్పాటు చేసిన అభిమానులకు, ఆత్మీయులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.తన జీవిత ప్రయాణంలో ప్రజల స్నేహం, ప్రేమ, మద్దతు నాకు అత్యంత ప్రేరణ అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన 'సూపర్ సిక్స్' కార్యక్రమాలు ప్రజల ఆకాంక్షలకు తగిన విధంగా అమలవుతున్నాయన్నారు. ఆ అభివృద్ధి యాత్రలో నేను ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి ముందుకు సాగుతాను" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు, కార్యకర్తలు, అధికారులు డాక్టర్ నూకసాని బాలాజీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రజా సేవా కార్యక్రమాలు మరింత ఉన్నత స్థాయిలో కొనసాగాలని ఆకాంక్షించారు.

# ఎస్ ఎల్ టి మీడియా క్లబ్ ఆధ్వర్యంలో ఎస్ఐ అర్జున్ జన్మదిన వేడుకలు...



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ అర్జున్ జన్మదిన వేడుకలు పెనుగంచిప్రోలు ఎస్ఎల్.టి. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ముందుగా ఎస్సై అర్జున్ ను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చేని రాంబాబు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని చేతికి అందజేశారు. తర్వాత ప్రెస్ క్లబ్ సభ్యులు ముందు కేక్ కటింగ్ చేసి రిపోర్టర్ లందరికీ స్వయంగా ఎస్సై అర్జున్ తినిపించారు. సందర్భంగా ఎస్ ఎల్ టి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ మంచితనానికి నిలువెత్తు రూపమని, అర్జున్ మరింత ఉన్నత శిఖరాలకు వెళ్లి, పేదలకు న్యాయ సహాయం చేస్తారని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగజాల శ్రీనివాసరావు, బాణావత్ సురేష్ నాయక్, పూర్ణ కంటి జాన్ మార్క్,బండ్ల సతీష్, గుడేటి దాసు, ముక్కు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోత పై దృష్టి సారించండి ఎంపీపీ



**కృత్తివెన్ను,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ కునసాని గరుడ ప్రసాద్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు మండలంలో విద్యుత్ కోత ఎక్కువ ఉండడంతో నాయకులు ఎంపీపీ దృష్టికి తీసుకొచ్చరు దిని పై స్పందించిన ఎంపీపీ మండలంలో ఆక్వా సాగు ఎక్కువ ఉండడంతో విద్యుత్ కోత విధించడం వల్ల ఆక్వారైతులు సమస్య ఎదుర్కొంటున్నారని అలాంటి సమస్య లేకుండా పునర్ధించాలని ఆదేశించారు అలాగే లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం నిర్మించాలని తాత్కాలికంగా మండల పరిషత్ నిధులతో రెండు షెడ్యూల్ నిర్మించమని ప్రజల ఆరోగ్య దృష్టిపై ఉన్నత శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యలు పరిష్కరించాలనికోరారు అలాగే నీలీపూడి కొమ్మల్లపూడి రహదారి పై స్థానిక శాసనసభ్యులు మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు దృష్టిచారించాలని కోరారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రత్నకుమారి మార్కెట్ చైర్మన్ తులసిరావు డిసి చైర్మన్ భాస్కరరావు వివిధ శాఖ అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు

# రైతుల కోసం సిద్ధం గా వున్న యూరియా



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని కొల్లికోళ్ళ గ్రామం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ) నందు రైతుల కోసం యూరియా అందుబాటులో ఉన్నది. ఇది రైతులు గమనించాలని సొసైటీ అధికారులు తెలిపారు.

# పశువుల మేత కోసం వెళ్ళి పాము కాటుకు రైతు మృతి



**కోడూరు,సెప్టెంబరు 10 (వార్తాప్రభ) :** పశువుల మేత కోసం వెళ్లి పాము కాటుకి గురై రైతు మృతి చెందిన సంఘటన కోడూరు శివారు నరసింహపురం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చింతా వెంకట్రావు (50) వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. తనకి ఉన్న పశువులకు గడ్డి కోసం బుధవారం ఉదయం పొలం వెళ్లి గడ్డి కోస్తుండగా ఎడమ చేయి బొటన వేలుకు పాము కరిసింది. వెంటనే అతనిని అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినారని డాక్టర్ నిర్ధారించారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి కోడూరు ఎస్సై చాణిక్య తెలిపారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188